KR TV

మన

క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :40 | గురువారం , 09 జనవరి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

నేటిమాట

"మన లక్ష్యాలు,
ఆలోచనలు, విలువలు
మర్చిపోయినప్పుడు
మాత్రమే అపజయం
పాలవుతారు "
-జవహర్ లాల్ నెహ్రూ



ఏపీకి మా మద్దతు ఉంటుంది

: ప్రధాని మోదీ

- విశాఖలో కూటమి సభ
- ఏపీ ఇక అభివృద్ధిలో దూసుకుపోతుందన్న ప్రధాని మోదీ
- ఏపీ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని వెల్లడి
- ఏపీకి, చంద్రబాబుకు కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని స్పష్టీకరణ
- వర్చువల్?గా పలు ప్రాజెక్టులకు, అభివృద్ధి పనులకు శంఖుస్థాపన
- దేశంలో 2 గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే దానిలో ఒకటి విశాఖకు

విశాఖపట్నం,08జనవరి(క్రాంతిన్యూస్): ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రేమ, అభిమానానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. సీఎం చంద్రబాబు పెట్టుకున్న లక్ష్యాలకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని మోదీ భరోసా ఇచ్చారు. ఈ క్రమంలో విశాఖలో 2 లక్షల కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. విశాఖ బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని మోదీ వర్చువల్?గా పలు ప్రాజెక్టులకు, అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. రాష్ట్ర ప్రజల కల, విభజన హామీల్లో కీలకమైన విశాఖ రైల్వేజోన్‌తో పాటు పారిశ్రామిక హబ్, గ్రీన్ హైడ్రోజన్ హబ్,బల్క్ డ్రగ్ పార్కులకు శంకుస్థాపన చేశారు. సభా వేదిక పైనుంచి అభివృద్ధి పనులకు ప్రారంభించారు. రైల్వే, రోడ్డు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు.రాష్ట్రానికి అండగా ఉంటాము: ఈ క్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ అంతే కాకుండా రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రానికి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నామని అన్నారు.

2 లో

ప్రపంచం మెచ్చే ఏకైక నాయకుడు మోదీ

: సీఎం చంద్రబాబు

మోదీ రాకతో రాష్ట్రానికి రూ.2.08 లక్షల కోట్ల పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. విశాఖ వాసుల చిరకాల వాంఛ రైల్వే జోన్, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు వస్తోందని తెలిపారు. రూ.2.08 లక్షల కోట్లతో వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నామని అన్నారు. విశాఖ బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగించారు.

అదో లొట్టపీస్ కేసు.. వాడొక లొట్టపీస్ ముఖ్యమంత్రి - కేటీఆర్

2లో

కేటీఆర్ పై మరో ఫిర్యాదు

కేటీఆర్ వరుసగా కేసుల్లో ఇరుక్కుంటున్నాడు. ఫార్ములా రేసు కేసులో రేపు ఏసీబీ విచారణ జరుపుతుంది. ఆ తరువాత ఈడీ విచారణ జరుపుతుంది. కేటీఆర్‌ను ఏసీబీగానీ, ఈడీగానీ అరెస్టు చేయవచ్చన్న ఊహాగానాలు ప్రబలుతున్నాయి. కేటీఆర్ హైకోర్టులో వేసిన క్వాష్ పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టేసింది. దర్యాప్తు సంస్థల విచారణకు అనుమతి ఇచ్చింది.

2లో

కేటీఆర్ కు న్యాయవాదిని తీసుకెళ్లేందుకు అనుమతి



హైదరాబాద్ ,08 జనవరి (క్రాంతి న్యూస్): తెలంగాణ హైకోర్టులో మాజీ మంత్రి కేటీఆర్?కు ఊరట లభించింది. ఫార్ములా ఈ రేస్ కేసులో ఏసీబీ విచారణకు కేటీఆర్ తన వెంట న్యాయవాదిని తీసుకెళ్లేందుకు న్యాయస్థానం అనుమతించింది. కేటీఆర్ లంచ్ మోషన్ పిటిషన్‌పై విచారించిన కోర్టు దర్యాప్తు అధికారి, కేటీఆర్ కనిపించేలా మరో గదిలో న్యాయవాది కూర్చోవాలని ఆదేశించింది. అందుకు తగినట్లుగా ఏసీబీ కార్యాలయంలోని లైబ్రరీలో సదుపాయాలున్నట్లు ఏఏజీ కోర్టుకు వివరించడంతో తగిన ఏర్పాట్లు చేయాలని సూచించింది. మాజీ అదనపు అడ్వకేట్ జనరల్ రాంచంద్రరావు కేటీఆర్ వెంట వెళ్తారని ఆయన తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆడియో, వీడియో రికార్డింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరగా కోర్టు నిరాకరించింది.

దర్యాప్తు అధికారులు వాంగ్మూలాలను మార్చారు: అవినాశ్ రెడ్డి, సీబీఐ కేసులో దర్యాప్తు అధికారిపై అవినాశ్ ఆరోపణలు చేయడంతో ఆడియో, వీడియో రికార్డింగ్‌కు ఆదేశించినట్లు కేటీఆర్ తరపు న్యాయవాది న్యాయస్థానానికి తెలిపారు. దర్యాప్తు అధికారి తన వాంగ్మూలాన్ని పూర్తిగా నమోదు చేయడం లేదని అవినాష్ రెడ్డి ఆరోపించడంతో ఆడియో, వీడియో రికార్డింగ్‌ను ఆదేశించినట్లు న్యాయమూర్తి తెలిపారు.

2 లో

మీరిద్దరే పార్టీని చూసుకోవాలి!

2 లో

కవితకు జిల్లా స్థాయిలో సమావేశాలు, విభాగాల నేతల సమన్వయ బాధ్యతలు అప్పగించగా, హరీష్ రావుకు ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు, పోరాటాల నిర్వహణ బాధ్యతలు

హైదరాబాద్ ,08 జనవరి (క్రాంతి న్యూస్): కేటీఆర్.. కవిత, హరీష్ రావులను పిలిపించి, పార్టీ నిర్వహణ బాధ్యతలు వారికే అప్పగించినట్లు తెలుస్తోంది.

ఫార్ములా–ఈ రేసు కేసులో తనను అరెస్టు చేయవచ్చని కేటీఆర్‌కు నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. గులాబీ పార్టీలోనూ ఇదే చర్చ సాగుతోంది. హైకోర్టు క్వాష్ పిటిషన్‌ను కొట్టేసి, ఈ కేసులో ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేయడంతో, దర్యాప్తు సంస్థలు కేటీఆర్‌ను విచారించే అవకాశం ఉందని తెలిపింది. కోర్టు తాము జోక్యం చేసుకోబోమని తేల్చిచెప్పింది.

ఏప్రిల్ తర్వాతే కొత్త నోటిఫికేషన్లు

-టిజి పి ఎస్ సి చైర్మన్ బుర్రా వెంకటేశం.

హైదరాబాద్,08జనవరి(క్రాంతి న్యూస్): కొత్త ఏడాదిలో కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లపై క్లారిటీ ఇచ్చారు టిజి పి ఎస్ సి చైర్మన్ బుర్రా వెంకటేశం. ఏప్రిల్ తర్వాతే కొత్త నోటిఫికేషన్లు విడుదల చేస్తామని కుండబద్దలు కొట్టారు. మార్చి 31 వ తేదీలోగా ఖాళీల వివరాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరామన్నారాయన. ప్రభుత్వం ఇచ్చిన ఖాళీలపై కసరత్తు చేసి ఏప్రిల్ తర్వాత నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన 6 నెలల నుంచి 8 నెలల లోపే ఉద్యోగాల భర్తీ పూర్తి చేస్తామన్నారు బుర్రా వెంకటేశం.

2 లో

ఏసీబీ విచారణకు అరవింద్, ఈడీ విచారణకు బీఎన్‌ఎల్ రెడ్డి

ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ, ఈడీ దర్యాప్తును ముమ్మరం చేశాయి. ఈ కేసులో అప్పటి పురపాలక శాఖ ప్రత్యేకకార్యదర్శి అరవింద్ కుమార్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించడానికి ముందే అరవింద్ కుమార్‌ను ప్రశ్నించడం వల్ల కేసు దర్యాప్తుకు సంబంధించి కీలక అంశాలు బయటపడతాయని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. అలాగే ఈ కేసుకు సంబంధించి హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ బీఎన్‌ఎల్ రెడ్డి ఈడీ విచారణకు హాజరయ్యారు. బీఎన్‌ఎల్ రెడ్డి స్టేట్‌మెంట్‌ను ఈడీ అధికారులు రికార్డు చేయనున్నారు.

2 లో

చెప్పినవి చేస్తున్నాం

పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,08జనవరి(క్రాంతిన్యూస్): దేశ చరిత్రలో లిఖించే విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో బుధవారం జరిగిన పీఏసీ సమావేశంలో ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇంచార్జ్ కెసి వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళు లర్పించారు.
అనంతరం సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఏడాది పాలనలో తీసుకున్న ప్రభుత్వ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. సీఎం మాట్లాడుతూ.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కి సంతాపం తెలపడం కోసం తెలంగాణ అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.

2 లో

వైకుంఠద్వార టోకెన్ల జారీలో అపశ్రుతి

- నలుగురు మృతి

2 లో

తిరుపతి,08జనవరి(క్రాంతి న్యూస్): తిరుపతిలో వైకుంఠద్వార సర్వదర్శన టోకెన్ల జారీలో అపశ్రుతి చోటుచేసుకుంది. టోకెన్ల జారీ కేంద్రాల వద్ద తోపులాట జరిగింది. తిరుపతిలోని మూడు ప్రాంతాల్లో భక్తుల మధ్య తోపులాట చోటుచేసుకోగా, శ్రీనివాసం వద్ద తమిళనాడు సేలంకు చెందిన భక్తురాలు మృతి చెందారు.

బైరాగిపట్టెడ రామానాయుడు స్కూల్ వద్ద ఉన్న కేంద్రంలో జరిగిన తోపులాటలో నలుగురు అస్వస్థతకు గురయ్యారు. అస్వస్థతకు గురైన వారిని తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

3లో

ఎల్ఆర్ఎస్ పేరుతో డబ్బులు దండుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నం

4లో

వైకుంఠ ద్వార దర్శనం రోజుల్లో టోకెన్లు భక్తులకు దర్శనాలుండవ్ : టీటీడీ

7లో

ప్లేయర్ ఆఫ్ ది మంత్ రేసులో బుమ్రా

8లో

శ్రీలీలకు బాలీవుడ్ నుంచి మరో ఆఫర్.!



8లో

హన్సికా మోత్వానీపై గృహ హింస కేసు..

ఏపీకి మా మద్దతు ఉంటుంది: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

విశాఖపట్నం ,08 జనవరి (క్రాంతి న్యూస్): విశాఖలో తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని వివరించారు. ఐటీ, టెక్నాలజీకి ఏపీ ప్రధాన కేంద్రం కానుందని తెలిపారు. దేశంలో 2 గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే దానిలో ఒకటి విశాఖకు కేటాయించామని అన్నారు. నక్కపల్లిలో బల్క్‌డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేశామని కేవలం 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి పార్కులు వస్తున్నాని వివరించారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశామని దీని ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే 7 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయని ప్రధాని తెలిపారు.అనకాపల్లి జిల్లా పూడిమడకలో లక్షా 85 వేల కోట్ల పెట్టుబడితో 1200 ఎకరాల్లో నిర్మించనున్న ఎన్టీపీసీ ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ హబ్ పనులకు ప్రధాని ప్రారంభించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 25 వేల మందికి ఉపాధి లభించనుంది. నక్కపల్లిలో 2 వేల ఎకరాల్లో 1867 కోట్లతో ఏర్పాటు చేస్తున్న బల్క్ డ్రగ్ పార్కుకు ప్రధాని శంకుస్థాపన చేశారు. దీనివల్ల 10 నుంచి 14 వేల కోట్ల పెట్టుబడులతోపాటు సుమారు 28 వేల మందికి ఉపాధి లభించనుంది. చెన్నై- బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా తిరుపతి జిల్లాలో క్రిస్ సిటీకి వర్చువల్‌గా ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు వల్ల లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.**17 రోడ్ల ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన** : రాష్ట్రవ్యాప్తంగా 17 రోడ్ల ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. 242 కోట్లతో ఆదోని బైపాస్, 245 కోట్లతో నిర్మించనున్న దోర్నాల - కుంట జంక్షన్, 601 కోట్లతో నిర్మించనున్న సంగమేశ్వరం- నల్లకాలువ, వెలుగోడు- నంద్యాల రోడ్ల విస్తరణ పనులకు ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. చిలకలూరిపేటలో 6 లేన్ల బైపాస్‌ను జాతికి అంకితం చేశారు. వీటితోపాటు రైల్వే ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. గుంటూరు-బీబీనగర్, గుత్తి-పెండేకల్లు రైల్వే లైన్ డబ్లింగ్ పనులకు శంకుస్థాపన చేశారు.

ప్రపంచం మెచ్చే ఏకైక నాయకుడు మోదీ : సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

ప్రపంచం మెచ్చే ఏకైక నాయకుడు: ముందుగా ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పుడూ అండగా ఉన్న పవన్ కల్యాణ్?కు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సాహం, అభిమానం చూపిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. మోదీ రోడ్ షో బ్రహ్మాండంగా జరిగిందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచం మెచ్చే ఏకైక నాయకుడు మోదీ అని సీఎం కొనియాడారు.

ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్‌రేట్‌తో ఈసారి మనం గెలిచామని, ఇదే కాంబినేషన్ భవిష్యత్తులోనూ ఉంటుందని స్పష్టం చేశారు. దిల్లీ ఎన్నికల్లోనూ ఎన్డీఏ గెలుస్తుందని, రాసిపెట్టుకోండంటూ ధీమా వ్యక్తం చేశారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మోదీ కృషి చేస్తున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలు, సుపరిపాలన మోదీ నినాదాలు అని అన్నారు. దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చేందుకు మేకిన్ ఇండియా తెచ్చారని గుర్తు చేశారు. స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, గతిశక్తి పథకాలు తెచ్చారని తెలిపారు.

రైతులకు అండగా ఉండేందుకు పీఎం ఫసల్ బీమా యోజన కొనసాగిస్తున్నారని, సూర్యఘర్, కుసుమ్ ద్వారా సౌరవిద్యుత్‌ను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. మోదీ కార్యక్రమాల వల్ల దేశం అభివృద్ధిలో దూసుకుపోతోందని, 2047 నాటికి ప్రపంచంలోనే మొదటి లేదా రెండో స్థానంలో ఉంటామని అభిప్రాయపడ్డారు. విభజన తర్వాత అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామన్న సీఎం, కేంద్రం సాయంతో నిలదొక్కుకున్నామని, ముందుకెళ్తున్నామని చెప్పారు.

సూపర్‌సిక్స్ హామీలన్నీ అమలుచేసే బాధ్యత తమదని భరోసా ఇచ్చారు. కేంద్రం అండతో రాష్ట్రంలో పెట్టుబడులు ఊపందుకున్నాయని, రాష్ట్రానికి ఆర్థిక రాజధానిగా విశాఖ మారడం ఖాయమని స్పష్టం చేశారు. అరకు కాఫీని మోదీ బాగా ప్రచారం చేస్తున్నారని, ఆయనని స్ఫూర్తిగా తీసుకుని నిత్యం ముందుకెళ్తానని తెలిపారు. త్వరలో అమరావతికి రావాలని మోదీని కోరుతున్నామని చెప్పారు. నదుల అనుసంధానం తమ లక్ష్యమని, కేంద్రం సాయం కావాలని కోరారు.

ఏ సమస్య చెప్పినా మోదీ వెంటనే అర్థం చేసుకుంటారని సీఎం చంద్రబాబు తెలిపారు. వెంటనే పనులు జరిగేలా మోదీ చొరవ చూపిస్తారని అన్నారు. గతంలో ఏ ప్రధాని కూడా ఇంతగా చొరవ చూపించలేదని కొనియాడారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తమదని అన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక ప్రాంతాలుగా మారుతున్నాయని పేర్కొన్నారు. మనదేశానికి సరైన సమయంలో సరైన ప్రధాని ఉన్నారని ప్రశంసించారు. మోదీ సారథ్యంలో భారత్ ప్రగతిని ప్రపంచమంతా గమనిస్తోందని గుర్తు చేశారు. మంచి చేసే ప్రభుత్వానికి అండగా ఉంటేనే లక్ష్యాలు చేరుకోగలమన్న సీఎం, విధ్వంసాలు చేసే పార్టీలను దూరంగా ఉంచాలని పిలుపునిచ్చారు.

కేటీఆర్ కు న్యాయవాదిని తీసుకెళ్లేందుకు అనుమతి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ ,08 జనవరి (క్రాంతి న్యూస్): ఏసీబీ దర్యాప్తుపైన కూడా అనుమానాలున్నాయని లగచర్ల దాడి ఘటనలో పట్నం నరేందర్ రెడ్డి, ఇంకో కేసులో పాడి కౌశిక్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలాలను దర్యాప్తు అధికారులు రాజకీయ ఒత్తిడి కారణంగా మార్చారని కేటీఆర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

గురువారం విచారణకు న్యాయవాదితో ఏసీబీ కార్యాలయంలో హాజరు కావాలని ఏమైనా అనుమానాలుంటే కోర్టు సంప్రదించాలని ఆదేశిస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. అంతకుముందు భోజన విరామ సమయం ముగిసిన వెంటనే కేటీఆర్ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. విచారణకు వెళ్లే సమయంలో న్యాయవాదిని అనుమతిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను కేటీఆర్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీ అవినాష్ రెడ్డి సీబీఐ విచారణను ఎదుర్కొనే సమయంలో న్యాయవాదిని అనుమతిస్తూ ఇదే ధర్మాసనం సైతం తీర్పు ఇచ్చిందని జస్టిస్ కె. లక్ష్మణ్ అన్నారు.

ఏఏజీ అభ్యంతరం వ్యక్తం: న్యాయవాదిని అనుమతించొద్దని ఏసీబీ తరఫున వాదించిన అదనపు అడ్వకేట్ జనరల్ తేరా రజినీకాంత్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. న్యాయవాదిని అనుమతిస్తే అభ్యంతరమెందుకని విచారణ గదిలోకి న్యాయవాది వెళ్లడం లేదు కదా అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేటీఆర్, దర్యాప్తు అధికారి ఓ గదిలో ఉంటే వాళ్లిద్దరూ కనిపించేలా మరో గదిలో న్యాయవాది కూర్చుంటారని హైకోర్టు తెలిపింది. ఏసీబీ కార్యాలయంలో తగిన ఏర్పాట్లు ఉన్నాయా లేవా అని ఏఏజీని ప్రశ్నించగా వివరాలు సేకరించి చెబుతానని ఏఏజీ సమాధానమిచ్చారు. సాయంత్రం 4 గంటలకు ఉత్తర్వులిస్తామని హైకోర్టు పేర్కొంది. తిరిగి 4 గంటల తర్వాత ప్రారంభమైన విచారణ సందర్భంగా ఇరువురి వాదనలు విన్న న్యాయమూర్తి కేటీఆర్ వెంట న్యాయవాదిని అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మీరిద్దరే పార్టీని చూసుకోవాలి!

మొదటి పేజీ తరువాయి

సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసేందుకు కేటీఆర్ సిద్ధమవుతున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. దీంతో, కేటీఆర్‌కు అరెస్టు నుంచి రక్షణ లభించకపోవచ్చని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం ఆయన జైలుకు వెళ్లే పరిస్థితి ఎదురవుతుందని అంచనా వేస్తున్నారు.

ఈ పరిణామాల నేపథ్యంలో కేటీఆర్, కవిత, హరీష్ రావులతో సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. ఢిల్లీ లిక్కర్ కేసులో కవితను అరెస్టు చేసినప్పుడు, ఆమెకు ఆరు నెలల పాటు బెయిల్ దొరకకపోవడం గుర్తుకు తెచ్చుకుంటున్నారు. కేటీఆర్ విషయంలోనూ ఇదే జరుగుతుందని భావిస్తున్నారు.

ఈ పరిస్థితిలో, కేటీఆర్.. కవిత, హరీష్ రావులను పిలిపించి, పార్టీ నిర్వహణ బాధ్యతలు వారికే అప్పగించినట్లు తెలుస్తోంది. కవితకు జిల్లా స్థాయిలో సమావేశాలు, విభాగాల నేతల సమన్వయ బాధ్యతలు అప్పగించగా, హరీష్ రావుకు ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు, పోరాటాల నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత పెంచాలని పార్టీ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పార్టీ సంస్థాగత ఎన్నికలను తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయించారు.

హైకోర్టు తీర్పు అనంతరం, కేటీఆర్ మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను బ్రోకర్ అని, మంత్రి పొంగులేటిని కాంట్రాక్టర్ అని అభివర్ణించారు. రేపు ఏసీబీ విచారణలో ఏమైనా కొత్త పరిణామాలు చోటు చేసుకుంటాయేమో చూడాలి.

కేటీఆర్ పై మరో ఫిర్యాదు

మొదటి పేజీ తరువాయి

దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ కేటీఆర్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశాడు. అదింకా విచారణకు రావాల్సి ఉంది. ఏసీబీ విచారణకు రేపు హాజరు కావాల్సి ఉండగా, విచారణకు తన వెంట లాయర్‌ను అనుమతించాలని కోరుతూ ఈరోజు హైకోర్టులో పిటిషన్ వేశాడు.

ఫార్ములా రేసు కేసు ఇంకా విచారణకు రాకముందే కేటీఆర్‌పై ఏసీబీకి, ఈడీకి మరో ఫిర్యాదు అందింది. బీఆర్ఎస్ హయాంలో ఓఆర్ఆర్ టెండర్ల కేటాయింపులో భారీగా అవకతవకలు జరిగాయని ఏసీబీకి ఫిర్యాదు అందింది. దీనిపై ఏసీబీ అధికారులకు బీసీ రాజకీయ జేఏసీ అధ్యక్షుడు యుగంధర్ గౌడ్ లిఖితపూర్వక ఫిర్యాదు ఇచ్చాడు.

ఓఆర్ఆర్ టెండర్లలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని కోరాడు. ఓఆర్ఆర్ టోల్ లీజ్ టెండర్లలో క్విడ్ ప్రోకో జరిగిందని యుగంధర్ ఆరోపించాడు. ఈ టెండర్ల వ్యవహారంలో కేటీఆర్, కేసీఆర్‌లపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు కూడా యుగంధర్ గౌడ్ ఫిర్యాదు ఇచ్చాడు. అసెంబ్లీలో కూడా రేవంత్ రెడ్డి ఓఆర్ఆర్ టెండర్లలో అవినీతి అక్రమాల గురించి మాట్లాడారు. మరి ఏసీబీ, ఈడీ ఈ ఫిర్యాదును కూడా పరిగణనలోకి తీసుకొని విచారణ జరుపుతాయా?

అదో లొట్టపీస్ కేసు.. వాడొక లొట్టపీస్ ముఖ్యమంత్రి - కేటీఆర్

హైదరాబాద్ ,08 జనవరి (క్రాంతి న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏసీబీ కేసుకు సంబంధించి.. అదో లొట్టపీస్ కేసు.. వాడొక లొట్టపీస్ ముఖ్యమంత్రి అని కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ డైరీ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.ఇవాళ వక్తలు మాట్లాడుతూ.. ఒక మాట అన్నారు.. ఇబ్బందేదో ఉందన్నారు. మనకు నిజంగా ఇబ్బంది ఏమీ ఉంది. కేసీఆర్ పార్టీ పెట్టిన రోజున ఉండే ఇబ్బందులతో పోల్చితే.. ఇది ఇబ్బందే కాదు.. అదో లొట్టపీస్ కేసు.. వాడొక లొట్టపీస్ ముఖ్యమంత్రి.. చేయగలిగేదేమీ లేదు.. ఇబ్బంది లేదు. కేసీఆర్ ఆనాడు కడుపు మాడ్చుకొని తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ జైత్రయాత్రనో.. కేసీఆర్ శవయాత్రనో అని కూర్చున్న ఇబ్బంది ముందు ఇది ఏం ఇబ్బంది. తెలంగాణ ఉద్యమ సమయంలో ఓయూలో బాల్క సుమన్, ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో పాటు పలువురి విద్యార్థి నేతల వీపులు విమానం మోత మోగినాయి. యాదయ్య, శ్రీకాంతాచారి ఒంటి మీద పెట్రోల్ పోసుకుని భగభగమండుతుంటే ఆ ఇబ్బంది ముందు ఇది ఏం ఇబ్బంది.. ఇది లొట్టపీస్ కేసు.. వాడు పీకేది ఏం లేదు అని కేటీఆర్ తేల్చిచెప్పారు.కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు మజిల్ పవర్, మీడియా పవర్ లేదు.. అగమ్యగోచర పరిస్థితుల్లో తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసి చావునోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసీఆర్. అలాంటి కేసీఆర్ తయారు చేసిన సైనికుడిగా , కేసీఆర్ రక్తం పంచుకుపుట్టిన బిడ్డగా ఇది ఇబ్బంది కానేకాదు. ఎవరూ ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

చెప్పినవి చేస్తున్నాం : పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ ,08 జనవరి (క్రాంతి న్యూస్): ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ కు భారత రత్న ఇవ్వాలని అసెంబ్లీ లో ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు తెలిపారు. మన్మోహన్ ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ ఏర్పాటైందని సీఎం గుర్తు చేశారు.

పాతబస్తీలో కొత్తగా నిర్మించిన ఫ్లైఓవర్ కి మన్మోహన్ సింగ్ పేరును నామకరణం చేసినట్లు సీఎం చెప్పారు. అలాగే ప్రభుత్వం ఇప్పటి వరకు అమలు చేసిన, చేయబోయే పథకాల గురించి కూడ పీఏసీ సమావేశంలో ప్రస్తావించారు. మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని, ఇప్పటి వరకు రూ. 4000 కోట్ల నిధులను ప్రభుత్వం ఆర్టీసీ కి చెల్లించిందన్నారు. జనవరి 26న రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్దమైందన్నారు. అంతేకాకుండ రైతు కూలీలకు కూడ అండగా నిలిచేందుకు యేడాదికి రూ. 12 వేలు అందిస్తామన్నారు. రేషన్ కార్డు లేని ప్రజలకు కొత్త రేషన్ కార్డ్ లు ఇవ్వబోతున్నట్లు సీఎం మరోమారు పునరుద్ఘాటించారు.

యేడాది పాలనలో 55143 ఉద్యోగాలు ఇచ్చి, నిరుద్యోగ సమస్యకు కాస్త ఉపశమనం కల్పించినట్లు సీఎం అన్నారు. అంతేకాకుండా అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని సీఎం తెలిపారు. యేడాది లో రూ. 54 వేల కోట్లు రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేశామని, 500 రూపాయలకే సిలిండర్ ఇస్తున్నామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కూడ విజయవంతంగా అమలు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించబోతున్నామని, ప్రభుత్వ కార్యక్రమాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

ఏప్రిల్ తర్వాతే కొత్త నోటిఫికేషన్లు

- టిజి పి ఎస్ సి చైర్మన్ బుర్రా వెంకటేశం.

మొదటి పేజీ తరువాయి

టిజి పి ఎస్ సి నియామకాల్లో ఇప్పటికే ఉన్న సమస్యల పరిష్కారంపై దృష్టిసారించామన్నారు టిజి పి ఎస్ సి చైర్మన్ . ఉద్యోగ నియామకాల్లో పారదర్శకతను పెంచేందుకు చర్యలు చేపడుతామన్నారు. యూపీఎస్సీలోని మంచి విధానాలను తీసుకుంటామన్నారు. పరీక్షకు ఒక్కరోజు ముందే ప్రశ్నాపత్రం తయారు చేయాలని భావిస్తున్నామన్నారాయన.

ఇక నుంచి ఏ ఏడాది ఖాళీలు ఆ ఏడాదిలోనే భర్తీ చేస్తామన్నారు బుర్రా వెంకటేశం. అభ్యర్థులకు టిజి పి ఎస్ సి పై నమ్మకం పెంచేలా తమ చర్యలు ఉంటాయన్నారు బుర్రా వెంకటేశం. అవకతవకలకు తావులేకుండా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. కొత్త సంవత్సరంలో నిరుద్యోగులను నిరాశపర్చబోమన్నారు టిజి పి ఎస్ సి చైర్మన్. ఈ మార్చి 31 నాటికి టిజి పి ఎస్ సి దగ్గర పెండింగ్‌లో ఉన్న అన్ని ఫలితాలు విడుదల చేస్తామన్నారు. ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామన్నారాయన.

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్
TELANGANA STATE PUBLIC SERVICE COMMISSION

వైకుంఠద్వార టోకెన్ల జారీలో అపశ్రుతి

- నలుగురు మృతి

మొదటి పేజీ తరువాయి

రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు మృతి చెందారు. మొత్తంగా తొక్కిస లాటలో నలుగురు మృతి చెందారు. అదే విధంగా సత్యనారాయణపురంలోని టోకెన్ల జారీ కేంద్రం వద్ద సైతం తోపులాట చోటుచేసుకుంది.

ఏర్పాట్లు సరిగా చేయలేదని భక్తుల ఆగ్రహం: కాగా వైకుంఠద్వార సర్వదర్శన టోకెన్ల కోసం భక్తులు రోడ్లపై గుమికూడకుండా సిబ్బంది పార్కులో ఉంచారు. పద్మావతి పార్కు నుంచి భక్తులను క్యూలైన్లలోకి వదిలారు. భక్తులను క్యూలైన్లలోకి వదిలే సమయంలో ఒక్కసారిగా తోపులాట చోటుచేసుకుంది. టోకెన్ల జారీ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయకపోవడంతో తోపులాట జరిగింది. టోకెన్ల జారీ కేంద్రాల వద్ద ఏర్పాట్లు సరిగా చేయలేదని భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద షెడ్లు వేసి భక్తులను ఉంచారు.

వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు: కాగా ఈ నెల 10, 11, 12 తేదీల్లో వైకుంఠద్వార సర్వదర్శన టోకెన్ల జారీకి టీటీడీ ఏర్పాట్లు చేసింది. రోజుకు 40 వేల చొప్పున 3 రోజుల్లో 1.2 లక్షల టోకెన్లను టీటీడీ అధికారులు జారీ చేయనున్నారు. దీంతో వైకుంఠ ద్వార సర్వదర్శన టోకెన్ల కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. గురువారం ఉదయం 5 గంటలకు దర్శన టికెట్లను జారీ చేస్తామని టీటీడీ ప్రకటించడంతో తమిళనాడు, కర్ణాటక, తెలుగు రాష్ట్రాల భక్తులతో పాటు తిరుపతిలోని స్థానికులు తరలివచ్చారు. టీటీడీ ఏర్పాటు చేసిన టోకెన్ల జారీ కేంద్రాలలో సాయంత్రం నుంచి భక్తులు వేచి ఉన్నారు. భారీగా భక్తులు తరలిరావడంతో క్యూ లైన్లలోకి ప్రవేశించే సమయంలో తోపులాటలు చోటు చేసుకున్నాయి.

సాయంత్రం కేంద్రాల వద్ద బారులు: పోలీసులు భక్తులను వరుస క్రమంలో పంపించేందుకు చర్యలు తీసుకున్నారు. మూడు రోజులకు సంబంధించి 1.20 లక్షల టోకెన్లను జారీ చేస్తున్నట్లు టీటీడీ ఇప్పటికే ప్రకటించింది. నగరంలోని శ్రీనివాసం, విష్ణునివాసం, రామచంద్ర పుష్కరణి, అలిపిరి భూదేవి కాంప్లెక్స్, ఎమ్మార్ పల్లి జడ్పీ హైస్కూల్, బైరాగిపట్టెడ రామానాయుడు హైస్కూల్, సత్యనారాయణ పురం జడ్పీ హైస్కూల్, ఇందిరా మైదానం కేంద్రాలలో టికెట్లు జారీ చేయనున్నారు.

ఏసీబీ విచారణకు అరవింద్, ఈడీ విచారణకు బీఎన్ఎల్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

మరోవైపు తన ఏసీబీ విచారణ న్యాయవాదుల సమక్షంలో జరిగేలా చూడాలని కేటీఆర్ ఈరోజు హైకోర్టును ఆశ్రయించనున్నారు. దీనిపై కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు లీగల్ టీంతో చర్చలు జరుపుతున్నారు. కాగా.. ఫార్ములా ఈ రేస్ కేసులో ఇప్పటికే కీలకమైన ఆధారాలు బయటపడిన నేపథ్యంలో ఈరోజు జరిగే విచారణకు ప్రధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్.. ఏసీబీ కార్యాలయానికి చేరకోగా కాసేపటి క్రితమే ఏసీబీ విచారణ ప్రారంభమైంది.

అతడి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసిన తర్వాత ఈ కేసులో కీలక మలుపు తిరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఫార్ములా ఈ కార్ రేసింగ్‌లో రూ.55 కోట్లు విదేశీ కంపెనీకి బదిలీ చేయడం వెనుక ఉన్న అసలు కోణాలు ఏంటి.. అప్పటి మంత్రి కేటీఆర్ ఆదేశాలతోనే ఈ డబ్బులను రిలీజ్ చేశారా.. అసలేం జరిగింది అనే అంశాలపై అరవింద్ కుమార్ నుంచి ఏసీబీ అధికారులు స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనున్నారు. ఈరోజు సాయంత్రం వరకు విచారణ కొనసాగనుంది.

బీఎల్ఎన్‌రెడ్డి విచారణ

అలాగే ఈ కేసుకు సంబంధించి హెచ్ఎండీఏ మాజీ చీఫ్ బీఎల్‌రెడ్డి..ఈడీ ముందుకు విచారణకు హాజరయ్యారు. ఎమ్‌యూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఫిర్యాదు, స్టేట్మెంట్ ఆధారంగా విచారణ చేపట్టారు ఈడీ అధికారులు. స్పాన్సరర్ చెల్లించాల్సిన డబ్బులను ఎఫ్ఈవోకు హెచ్ఎండిఏ చెల్లించడంపై విచారణ జరుపుతున్నారు. ఫార్ములా ఈ రేస్‌తో సంబంధం లేకపోయినా హెచ్ఎండీఏ ఖాతా నుంచి రూ.46 కోట్లు చెల్లించడంపై కూపీలాగుతున్నారు. డాలర్లలో చెల్లింపులకు ఆర్బీఐ అనుమతి తీసుకోకపోవడంపై ఈడీ ఫోకస్ పెట్టింది. నిబంధనల ఉల్లంఘనలపై బీఎల్ఎన్ రెడ్డిని ఈడీ ప్రశ్నించింది.

విలేకరులు కావలెను..
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా?
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా?
మన క్రాంతి తెలుగు దిన పత్రికలో
పనిచేయుటకు మండలాల వారీగా విలేఖరులు,
యాడ్ ఎగ్జిక్యూటివ్ లు (పురుషులు మరియు స్త్రీలు) కావలెను.
కాల్ : 9281041008 వెబ్: https://epaper.krtvnews.com
ఈమెయిల్: krtv.md@gmail.com

తెలంగాణ

ఎల్ఆర్ఎస్ పేరుతో

డబ్బులు దండుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నం

మొదటి పేజీ తరువాయి

ఎల్ఆర్ఎస్‌పై త్వరలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు స్పందించారు. ఉచితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు స్పెషల్ డ్రైవ్ పేరిట డబ్బులు దండుకునేందుకు సిద్ధమవడం సిగ్గుచేటని విమర్శించారు. 'రియల్ ఎస్టేట్ త్వరలో పుంజుకుంటుందని స్వయంగా రెవెన్యూ మంత్రే అన్నారు. అంటే రియల్ ఎస్టేట్ కుదేలైందనే కదా అర్థం. దీనిపై కాంగ్రెస్ నేతలు ఏం చెబుతారు' అని హరీశ్ రావు ప్రశ్నించారు.

ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులైజేషన్ స్కీమ్) పేరిట 15 వేల కోట్లు ప్రజల ముక్కు పిండి వసూలు చేసేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం" అని హరీశ్ రావు ట్వీట్ చేశారు. కాంగ్రెస్ రెండు నాలుకల ధోరణికి ఇది మరో నిదర్శనమన్నారు. ఎల్ఆర్ఎస్ పైన నాడు అడ్డగోలుగా విమర్శలు చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి రాగానే అసలు రంగు బయటపెట్టిందన్నారు. "డబ్బులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఎల్ఆర్ఎస్ పేరిట డబ్బులు దండుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మేము అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేస్తామని చెప్పారు. ఇప్పుడేమో ఎల్ఆర్ఎస్ కోసం రెండు రోజులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రజల నుంచి సొమ్మును దండుకునే కార్యక్రమానికి తెర లేపడం సిగ్గుచేటు" అని హరీశ్ రావు దుయ్యబట్టారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా అమలు చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అస్తవ్యస్త పాలన వలన రియల్ ఎస్టేట్ కుదేలైందని మేము ముందు నుండే చెప్తుంటే బుకాయిస్తున్న కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఏమని సమాధానం చెబుతారు? అని హరీశ్ రావు ప్రశ్నించారు. "ప్రశ్నిస్తే కేసులు పెట్టడం దాడులు చేయడం మానేసి అభివృద్ధిపై దృష్టి సారించండి. దారి తప్పిన పాలనను గాడిలో పెట్టే ప్రయత్నం చేయండి" అని హరీశ్ రావు హితవు పలికారు

అపార్ కార్డు తప్పనిసరిగా ప్రతీ విద్యార్థికి జెనరేట్ చేయాలి

జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారి

భద్రాద్రి కొత్తగూడెం ,08 జనవరి (క్రాంతిన్యూస్):బుధవారం ఇల్లందు మండలం లోని అన్ని మేనేజ్మెంట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సుభాష్ నగర్ ఉన్నత పాఠశాల లో జిల్లా విద్యాధికారి ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ తో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది.దీనిలో ప్లానింగ్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ, ప్రధానోపాధ్యాయులు ప్రతీ విద్యార్థికి అపార్ కార్డు జనరేట్ చేయాలనీ, ఏమైనా టెక్నికల్ సమస్యలు ఉంటే వెంటనే మండలం లో ఉన్న స్ట్రాంగ్ టీచర్ లను లేదా ఏం ఐ ఎస్ లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలుపడం జరిగింది.జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ అపార్ లో ప్రైవేట్ పాఠశాలలు మరియు వెల్ఫేర్ పాఠశాలలు వెనుకబడి ఉన్నాయని, వెంటనే వారు అపార్ మొదలు పెట్టి రాబోయే 3 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి స్వామి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల స్ట్రాంగ్ టీచర్లు, ఎం ఐ ఎస్, సిసిఓ, సి ఆర్ పి లు మరియు అన్ని మేనేజ్మెంట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు అవార్డు

భద్రాద్రి కొత్తగూడెం ,08 జనవరి (క్రాంతిన్యూస్): రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ పనితీరు సూచి ఆధారంగా చేసిన ఎంపికలో కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో గల రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎంపికయింది. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాల సాధన, విద్యార్థుల సంక్షేమం నిమిత్తం వినూత్న కార్యక్రమాల నిర్వహణ, క్రమశిక్షణ, 180 మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణ, మధ్యాహ్న భోజన అమలు, బీద విద్యార్థుల దత్తతతో పాటు వారి సకల విద్యా అవసరాలను తీర్చడం. ప్రభుత్వ నియమాలు, అధికారుల ఆదేశాలను తూచా ఆచరించడం, లాంటి కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు సాధించింది. ఈ మేరకు మంగళవారం హైదరాబాదులో బిజ్ టీవీ అండ్ గ్రూప్ ఎడ్యుకేషనల్ ఎక్స్ లేన్స్ అవార్డును పాఠశాల హెచ్ఎం ప్రభు దయాల్ కు ప్రధానం చేసింది. ప్రభుత్వ పాఠశాల రాష్ట్రస్థాయిలో చక్కని గుర్తింపు సాధించడం పట్ల బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రభు దయాల్ ను అభినందించారు. జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర చారి దయాల్ సేవలను ప్రశంసించారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

భద్రాద్రి కొత్తగూడెం ,08 జనవరి (క్రాంతిన్యూస్):రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజా భవన్ లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు.మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది.. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని.. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు.అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు.ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది ... భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి పీఎం కూసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది.. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. %ట్ర తీవఎఎశీ% పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని... దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

vivo Y35
Jan 8, 2025, 12:31

ఖానాపూర్,08 జనవరి (క్రాంతిన్యూస్):ఉట్నూర్ మండలంలోని హస్నాపూర్ గ్రామానికి ఇటీవల మరణించిన రాథోడ్ వసంత్ కుటుంబాన్ని బుధవారం దివ్యశ్రీ ఫౌండేషన్ ధారావత్ వనితా ప్రవీణ్ నాయక్ పరామర్శించారు .ఆర్థికంగా వెనుకబడిన వారి కుటుంబాలకు ఎంతో కొంత సహాయం చేయాలని ఆలోచనా దృక్పథంతో తెర్వి కార్యక్రమానికి దివ్యశ్రీ ఫౌండేషన్ తరపున రూ. 7వేల విలువ గల నిత్యావసర సరుకులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడి కుటుంబానికి దివ్యశ్రీ ఫౌండేషన్ ద్వారా అండగా ఉంటామని ఫౌండేషన్ ధారవత్ వనిత భరోసా నిచ్చారు.

హెచ్ఎంపివి వైరస్ , సీజనల్ వ్యాధుల మీద అవగాహన సదస్సు

ములుగు,08 జనవరి (క్రాంతిన్యూస్): ములుగు జిల్లా కొండాయి గ్రామ ప్రజలకు హెచ్ఎంపివీ వైరస్ యొక్క లక్షణాలు జ్వరం, జలుబు, దగ్గు కనిపిస్తే వెంటనే ఆసుపత్రి కి వొచ్చి పరీక్ష చేసుకొని తగ్గిన వైద్యం తీసుకోవాలి అని కొండాయి డా. హెచ్.ప్రణీత్ కుమార్ బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు భయబ్రాంతులు కావొద్దు అని ,పరిసరాల పరిశుభ్రత పాటించాలి, చెతులు శుభ్రంగా కడుకోవాలి అని సూచించారు.ఇందులో భాగంగా ప్రజలకు వేడి చేసిన నీరు కాచి త్రాగమని సూ చనలు ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమం లో హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ రావు, ఏఎన్ఎం సమ్మక్క,ఆశలు లక్ష్మి,మల్లేశ్వరి, భాగ్య లక్ష్మి పాల్గొన్నారు.

ఏపీలో కొత్త ఎయిర్‌పోర్టు.. 1250 ఎకరాల్లో.. ఎప్పటికి పూర్తవుతుందో చెప్పిన సీఎం



అమరావతి,08 జనవరి (క్రాంతి న్యూస్): ఏపీలో కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణం దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఏడు విమానాశ్రయాలు అందుబాటులో ఉండగా. మరో ఏడు చోట్ల కొత్త ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు కేంద్ర పౌర విమానయాన శాఖకు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా మన ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ఉండటం కూడా కలిసి వస్తోంది. ఈ క్రమంలోనే కొత్త ఎయిర్‌పోర్టుల ఏర్పాటు దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి.

ప్రతిపాదిత ఏడు ఎయిర్‌పోర్టులలో సీఎం నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం కుప్పం విమానాశ్రయం కూడా ఒకటి. కుప్పం ఎయిర్‌పోర్టును రెండు దశల్లో అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు. మొత్తం 1250 ఎకరాల్లో కుప్పం విమానాశ్రయం ఏర్పాటు కానుంది. మొదటి దశలో 683 ఎకరాల్లో కుప్పం ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు చేపడతారు. రెండో ఫేజ్‌లో 567 ఎకరాల్లో అభివృద్ధి పనులు చేపడతారు. మొత్తంగా 1250 ఎకరాల్లో కుప్పం విమానాశ్రయం ఏర్పాటు చేయనున్నారు. కుప్పం ఎయిర్ పోర్టు ద్వారా ఈ ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధి, అనుసంధానం పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇక ఇటీవల ఉండవల్లిలోని తన నివాసంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోనే ఏడు కొత్త ఎయిర్ పోర్టులను ఏర్పాటు చేయాలని సూచించారు.

కుప్పంతో పాటుగా, దగదర్తి, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, నాగార్జునసాగర్, తుని- అన్నవరం, ఒంగోలులో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు ప్రతిపాదించారు. కుప్పం ఎయిర్‌పోర్టుకు సంబంధించి ఫీజబులిటీ స్టడీ కూడా పూరైంది. 1250 ఎకరాల్లో కుప్పం విమానాశ్రయం నిర్మించాలని ప్రతిపాదించారు.

మరోవైపు మంగళవారం కుప్పంలో పర్యటించిన సీఎం నారా చంద్రబాబు నాయుడు.. కుప్పం విమానాశ్రయాన్ని ఎప్పటికి పూర్తి చేస్తామనే విషయంలోనూ కీలక ప్రకటన చేశారు. కుప్పం ఎయిర్‌పోర్టును 2027 ఆగస్టుకు పూర్తి చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. అలాగే కుప్పంలో రెండు వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు, ఎకనామిక్ జోన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 2026 డిసెంబరు ఆఖరుకు కుప్పం బ్రాంచి కెనాల్‌కు నీటిని తెస్తామని కుప్పం వాసులకు మాటిచ్చారు



స్పాట్ పెట్టడానికి నువ్వేమైనా పెద్ద ...... ఎమ్మెల్సీపై ఆనం ఫైర్

ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిపై టీడీపీ లీడర్ ఆనం వెంకటరమణారెడ్డి ఫైరయ్యారు. చంద్రశఖర్ రెడ్డి రాజీనామా చేస్తూ చాలా ఆరోపణలు చేశారని.. మంత్రి నారాయణ పేరును ప్రస్తావించారని అన్నారు. రాజీనామాకు నారాయణ బెదిరింపులే కారణమనే రీతిలో చంద్రశేఖర్ రెడ్డి కథలు అల్లారని ఆనం వెంకటరమణారెడ్డి ఆరోపించారు. 2019 వరకూ చంద్రశోఖర్ రెడ్డి .. రెడ్ క్రాస్‌లో మెంబరే కాదని ఆరోపించారు. ఇప్పటి వరకూ కనీసం ఒక్క చుక్క రక్తదానం చేశావా అని ప్రశ్నించారు. రెడ్ క్రాస్?కు తానేదే సేవ చేసినట్లు ఇప్పుడు ఏవేవో మాటలు చెప్తున్నారని సెటైర్లు వేశారు. ఆయనేదో పెద్ద నాయకుడిలా ఫీలవుతున్నారని అన్నారు. నిన్ను బెదిరించాలనుకుంటే ఒక్క స్కూల్ కూడా నడపలేవంటూ హెచ్చరించారు. స్పాట్ పెట్టడానికి, స్కెచ్ వేయడానికి నువ్వేమీ పెద్ద పుడింగివి కాదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

ఏపీలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా టీచర్ల భిక్షాటన.. నిజమెంత?

ఏపీ ప్రభుత్వ టీచర్లు ప్రభుత్వంపై నిరసనగా భిక్షాటన చేశారా

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో నిజమెంత

ఫ్యాక్ట్ చెక్ ద్వారా వీడియో వెనుక అసలు నిజం ఏంటో తెలిసింది

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల జీతాల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటోంది. ప్రతి నెలా ఒకటో తేదీ జీతాలు అకౌంట్‌లలో జమ చేస్తోంది.. కొందరికి మాత్రం రెండు, మూడు తేదీల్లో జీతాలు జమ అవుతున్నాయి. ఈ క్రమంలో సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ అవుతోంది. ఏపీలో ప్రభుత్వ ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా.. భిక్షాటన చేస్తూ నిరసనకు దిగారంటూ వీడియోను పోస్ట్ చేశారు. మరి నిజంగానే ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా టీచర్లు నిరసనకు దిగారా.. ఈ వీడియోలో నిజమెంతో ఫ్యాక్ట్ చెక్ ద్వారా తెలుసుకుందాం..

క్లెయిమ్ ఏంటి?

‘ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయులు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ టీడీపీ నేతృత్వంలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు’ అంటూ ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ పోస్టుల్ని (ఇక్కడ, ఇక్కడ, ఇక్కడ, %ఢ% ఇక్కడ) చూడొచ్చు. 2025 జనవరిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా భిక్షాటన చేస్తూ నిరసన తెలుపుతున్న దృశ్యాలు అంటూ వీడియోను షేర్ చేశారు.

అసలు వాస్తవం ఏంటి..?

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో పాతదిగా తేలింది. ఈ వైరల్ వీడియో 2022 నాటిదిగా గుర్తించడం జరిగింది. 2022 నవంబర్ 8న పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ జీతాలు చెల్లించాలని అప్పటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని కోరుతూ భిక్షాటన చేస్తూ నిరసన తెలిపిన వీడియోగా తేలింది. కూటమి ప్రభుత్వం జూన్ 2024లో అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇలాంటి నిరసన తెలిపినట్లు ఎలాంటి రిపోర్ట్స్ లేవు కాబట్టి.. ఈ సోషల్ మీడియాలో పోస్టుల ద్వారా చెప్పేది తప్పుగా తేలింది.

నిజనిర్ధారణ ఇలా జరిగింది..

2025 జనవరిలో ఏపీలో ప్రభుత్వ ఉపాధ్యాయులు నిరసనలు తెలిపారా లేదా అని తగిన కీవర్డ్స్ ఉపయోగిస్తూ ఇంటర్నెట్‌లో సెర్చ్ చేయడం జరిగింది. వైరల్ పోస్టులో పేర్కొన్నట్లుగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారా? అని వెతకడం జరిగింది. ఏపీలో జూన్ 2024 తరువాత ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇలాంటి నిరసన తెలిపినట్లు ఎలాంటి రిపోర్ట్స్ లేవు. అయితే 2025 జనవరి 05 దాటినా ప్రభుత్వ టీచర్లకు ఇంకా వేతనాలు అందలేదని ఓ దిన పత్రిక ప్రచురించిన కథనాలు గుర్తించడం జరిగింది.

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోకు సంబంధించిన సమాచారం తెలుసుకునేందుకు.. ఈ వైరల్ వీడియో కీఫ్రేములను రివర్స్ ఇమేజ్ సెర్చ్ చేయడం జరిగింది. ఈ వీడియోకు సంబంధించి ఫుల్ వీడియోను (ఆర్కైవ్) ‘%ూాఅఎచీవఝం ఎవశ్రీబస్త్రబ%’ అనే యూట్యూబ్ ఛానెల్ 2022 నవంబర్ 9న షేర్ చేసినట్లు గుర్తించాం. ఈ వీడియో వివరణ ప్రకారం.. నవంబర్ 2022లో ఉమ్మడి విజయనగరం జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ అప్పటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భిక్షాటన చేస్తూ నిరసన తెలిపినట్లు తేలింది. అలాగే Repati kosam అనే యూట్యూబ్ ఛానల్ కూడా 2022 నవంబర్ 9న షేర్ (ఆర్కైవ్) చేసినట్లు గుర్తించడం జరిగింది.

టీచర్ల నిరసన.

ఈ మేరకు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నవీడియో (ఈ నిరసన ప్రదర్శన)కు సంబంధించిన సంబంధించిన మరింత సమాచారం కోసం కీవర్డ్స్ ఉపయోగించి ఇంటర్నెట్‌లో వెతకడం జరిగింది. 2022 నవంబర్ 9న వైరల్ వీడియోలోని దృశ్యాలను రిపోర్ట్ చేస్తూ మరో మీడియా సంస్థ ప్రచురించిన వార్తా కథనం ఒకటి కనిపించింది. ఈ కథనం ప్రకారం.. 2022 అక్టోబరు నెలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలకు చెందిన ఉపాధ్యాయులు 2022 నవంబర్ 9న పార్వతీపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట యూటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ తీరుకు నిరసనగా భిక్షాటన చేశారు.. దీన్ని బట్టి ఈ వైరల్ వీడియో 2022లో పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయులు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపిన దృశ్యాలను చూపిస్తుందని తేలింది.

టీచర్ల నిరసన 2 తీర్పు

సోషల్ మీడియాలో వైరల్ వీడియో పార్వతీపురం మన్యం జిల్లాలో.. 2022లో ప్రభుత్వ ఉపాధ్యాయులు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపిన దృశ్యాలుగా గుర్తించడం జరిగింది. సోషల్ మీడియాలో ఈ వీడియోలతో షేర్ చేసి చెప్పేది తప్పుగా తేలింది.



Teachers strike; జీతాలు ఇంకెప్పుడిస్తారు?

ABN , First Publish Date - 2022-11-09T05:18:11+05:30 IST

రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో జీతాలు చెల్లించాలని విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. అక్టోబరు నెలకు సంబంధించి నేటికీ జీతాలు ఇవ్వకపోతే కుటుంబాలతో ఎలా గడపాలని ప్రభుత్వాన్ని నిలదీశారు.

విజయనగరంలో ఉపాధ్యాయుల ధర్నా

ప్రభుత్వ తీరుకు నిరసనగా 'మన్యం'లో భిక్షాటన

శ్రీశైలంలో ఈ నెల 10న వైకుంఠ ఏకాదశి వేడుకలు.. 40 రకాల పూలతో పుష్పార్చన..

లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ ఈ నెల 10న పుష్యశుద్ధ ఏకాదశి సందర్భంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారలకు విశేష పుష్పార్చన జరిపించనున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. గులాబీ, చేమంతి, సుగంధాలు, నూరువరహాలు, కాగడా మల్లెలు, సన్నజాజులు, విరజాజులు, గన్నేరు, కనకాంబరం, సంపంగి, తామర మొదలైన పుష్పాలు, బిల్వం, దవనం, మరువం, మొదలైన పత్రాలతో శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పూజాదికాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సుమారు నాలుగువేల కిలోలు.. 40 రకాల పుష్పాలను పుష్పార్చనకు వినియోగించనున్నట్లు తెలిపారు. అదేరోజు సాయంత్రం 6 గంటలకు అక్కమహాదేవి అలంకార మండపంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు పుష్పార్చన జరిపించనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా చతుర్వేద పారాయణలు ఉంటాయని.. దేవస్థాన పండితులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మరో 15 మంది వేదపండితులు కూడా ఈ పారాయణాల్లో పాల్గొంటారని వివరించారు. జ్యోతిర్లింగ స్వరూపుడైన మల్లికార్జునస్వామి స్వామి పుష్ప ప్రియుడని ప్రతీతి. మల్లికాపుష్పాలతో పూజింపబడిన కారణంగానే స్వామివారికి మల్లికార్జునుడనే పేరు వచ్చింది. యుగ యుగాల నుంచి కూడా కరవీరుడు, పుష్పదంతుడు, చంద్రవతి మొదలైన భక్తులెందరో స్వామివారికి పుష్ప కైంకర్యాన్ని చేసి తరించారు. మహాశక్తి స్వరూపిణి అయిన భ్రమరాంబాదేవి వారికి కూడా పుష్పార్చన ప్రీతికరం. లోక కల్యాణం కోసం పుష్యశుద్ధ ఏకాదశి స్వామిఅమ్మవార్లకు ఈ పుష్పార్చన నిర్వహించేందుకు దేవస్థానం నిర్ణయించింది. పుష్ప కైంకర్యానికి అవసరమైన పుష్పాలన్నింటిని పుంగనూరుకు చెందిన రామచంద్ర యాదవ్ విరాళంగా అందజేయనున్నారు.

శ్రీశైలంలో ఉత్తర ద్వార దర్శనం

జనవరి 10న ముక్కోటి ఏకాదశి సందర్భంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారలకు ప్రత్యేక ఉత్సవం నిర్వహించనున్నారు. వేకువ జామున స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ఉత్తరద్వార దర్శనం, రావణవాహనసేవ నిర్వహించనున్నారు. ఈ ఉత్సవంలో భాగంగానే ఆలయ ముఖమండప ఉత్తరద్వారం నుంచి వెలుపలకు ఉత్సవమూర్తులను తోడ్కొనివచ్చి ఆలయ ఉత్తరభాగంలో రావణవాహనంపై ఆశీనులను చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ముక్కోటి ఏకాదశి రోజు ఉదయం 3 గంటలకు ఆలయద్వారాలను తెరుస్తారు. మంగళవాయిద్యాల అనంతరం 3.30 గంటకకు స్వామివారికి సుప్రభాతసేవ, 4.30 గంటలకు ప్రాతఃకాల పూజలు జరిపించి.. మంగళహారతి ఇవ్వనున్నారు. అనంతరం 5.30 గంటలకు రావణవాహన సేవ జరుగుతుంది. అనంతరం గ్రామోత్సవం నిర్వహించనున్నారు. 6 గంటల తర్వాత సర్వదర్శనాలు, ఆర్జితసేవలు ప్రారంభంకానున్నాయి.

వైకుంఠ ద్వార దర్శనం రోజుల్లో టోకెన్లు భక్తులకు దర్శనాలుండవ్ : టీటీడీ

వైకుంఠ ద్వారం రోజుల్లో టోకెన్లు లేని భక్తులకు దర్శనాలుండవని దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమల అన్నయ్య భవన్‌లో ఆయన వైకుంఠ ఏకాశి ఏర్పాట్లపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకుంఠ ద్వార దర్శనం రోజుల్లో టోకెన్ లేని భక్తులు తిరుమలకు వస్తే దర్శనాలు చేయించడం సాధ్యం కాదన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు సామన్య భక్తులకు పెద్దపీట వేసేందుకు పది రోజుల పాటు సిఫారసులు లేఖలు స్వీకరించడం లేదన్నారు. ఈ నెల 9న తిరుపతిలోని ఎనిమిది కేంద్రాల్లోని 90 కౌంటర్లలో, తిరుమలలోని ఒక కేంద్రం (స్థానికులకు) మాత్రమే నాలుగు కౌంటర్లలో భక్తులకు 10, 11, 12వ తేదీలకు సంబంధించి 1.20 లక్షల ఎస్ఎస్‌డీ టోకెన్లు జారీ చేస్తామన్నారు. భక్తులు సంయమనంతో టోకెన్లు పొందాలన్నారు.

13 నుంచి 19 వరకు ఏ రోజుకారోజు టోకెన్లు జారీ చేస్తామన్నారు. పదిరోజులు వైకుంఠ ద్వారాలు తెరిచే ఉంటాయని.. భక్తులెవరూ అధైర్యపడొద్దన్నారు. ఆరోగ్య భద్రత దృష్ట్యా భక్తులు మాస్కులు ధరించి తిరుమలకు రావాలని సూచించారు. ఈ నెల 10న ఉదయం 4.30 గంటలకు ప్రోటోకాల్ దర్శనాలు ప్రారంభమవుతాయని.. ఆ దర్శనాలు పూర్తికాగానే 8 గంటలకు సర్వదర్శనాలు మొదలవుతాయన్నారు. వైకుంఠ ఏకాదశి రోజున ఉదయం 9 గంటల నుంచి 11 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత మలయప్ప స్వామివారు స్వర్ణరథంపై వీధులలో విహరిస్తారన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల వరకు మలయప్పస్వామి వాహన మండపంలో భక్తులకు దర్శనమిస్తారన్నారు 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5.30 నుంచి 6.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తున్నట్లు బీఆర్ నాయుడు వివరించారు. పదిరోజుల పాటు ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్, వృద్ధులు, చంటిపిల్లలు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, ఇతర ప్రత్యేక దర్శనాలు రద్దు వివరించారు. తిరుమలలో వసతి గదులు తక్కువగా ఉన్న కారణంగా దర్శన టోకెన్లు కలిగిన భక్తులను మాత్రమే క్యూలైన్లలోకి అనుమతిస్తామన్నారు.

పదిరోజుల పాటు తిరుమలలో వసతి గదుల ఆన్ లైన్ బుకింగ్ రద్దు చేసి సీఆర్వో వద్ద సామాన్య భక్తులకు వసతి గదులు కేటాయిస్తామన్నారు. భక్తులు క్యూలైన్లలో వేచి ఉండే సమయాన్ని నివారించేందుకు తమకు కేటాయించిన తేది, సమయానికే దర్శనానికి రావాలని కోరారు. వీఐపీలకు జారీ చేసిన టికెట్లపై ముద్రించిన పార్కింగ్ వివరాల మేరకు తమకు కేటాయించిన సమయానికే వాహనాల్లో రావాలని కోరారు. తిరుపతిలో టోకెన్ల జారీ కేంద్రాల్లో, తిరుమలలో భక్తులకు ఇబ్బంది లేకుండా దాదాపు 3వేల మంది పోలీసులు, 1550 మంది టీటీడీ విజిలెన్స్ సిబ్బందితో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వివరించారు. విద్యుత్, పుష్పాలంకరణపై ప్రత్యేక దృష్టి పెట్టి మైసూర్ దసరా ఉత్సవాల్లో విద్యుత్ అలంకరణ చేపట్టే నిపుణులతో ఈ ఏడాది ప్రత్యేక విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. క్యూలైన్ల నిర్వహణ, పారిశుధ్యంపై దృష్టి పెట్టామన్నారు.

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...

సెయింట్ జోసెఫ్ లో టెక్నోవా 2025 .... సైన్స్ ఫెస్టివల్ సైన్స్ ఫెయిర్ ముఖ్య అతిథిగా బంధారపు యాదగిరి గౌడ్

విద్యార్థులు శాస్త్ర వేత్తలుగా ఎదగాలి

VISHWA BHARATHI GROUP
SJHS ST. JOSEPH'S HIGH SCH
TechNov

రామగుండం,08 జనవరి (క్రాంతిన్యూస్):స్థానిక రామగుండం లోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో ఈరోజు ఘనంగా సైన్స్ ఫెయిర్ టెక్నోవ 2025 అనే పేరుపై నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 21 డివిజన్ కార్పొరేటర్ అమ్రిన్ ఫాతిమా సలీం బేగ్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో చిన్నారులచే తయారు చేయబడ్డ దాదాపుగా 400 సైన్స్ ప్రదర్శనలు ప్రదర్శించారు ఇందులో ప్రత్యేక ఆకర్షణగా ఎల్లంపల్లి డ్యాం ను ఉన్నది ఉన్నట్లుగా, గేట్లు, మరియు నీటి ప్రవాహం కూడా చూపించారు మరియు సెయింట్ జోసెఫ్ స్కూల్ నుండి దాదాపుగా నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి ఎన్టిపిసి పవర్ ప్లాంట్ యొక్క చిమ్నీలు పెరిస్కోప్ ద్వారా సులభంగా చూసే విధంగా తయారుచేసారు...సైన్స్ ఫెయిర్ మొత్తానికి ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది మరియు రాకెట్ లాంచర్ కూడా ఇందులో మరో ప్రత్యేక ఆకర్షణ ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ బందరపు యాదగిరి గౌడ్ ప్రత్యేక అతిథిగా పాల్గొని మరియు ఈ కార్యక్రమంలో నేటి విద్యార్థులే రేపటి కాబోయే బావి తరానికి శాస్త్రవేత్తలు అని ఈరోజు పిల్లలను చూస్తే తప్పనిసరిగా వాళ్ళు భవిష్యత్తును ఏదో ఒకటి కొత్త గా కనుక్కుంటారని మాట్లాడారు మరియు పాఠశాల హెడ్మాస్టర్ నోయల్ జోసఫ్ మాట్లాడుతూ ఇది 37వ సైన్స్ ఫెయిర్ అని గర్వంగా చెప్పారు పాఠశాల హెడ్మాస్టర్ నోయల్ జోసెఫ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విశ్వ భారతి విద్యా సంస్థల హెడ్మాస్టర్ బంధారపు తిరుపతి గౌడ్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ ఇన్చార్జ్ హెడ్మాస్టర్ ఆశాలత మేడం హాజరయ్యారు ఈ కార్యక్రమంలో దాదాపుగా 400 మంది తల్లిదండ్రులు పాల్గొని ప్రోగ్రాంను విజయవంతం చేశారు....

మెర్మ్మార్ యాదవ్ సంగం గ్రామ అధ్యక్షులుగా గోపు కుమార్ యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక

రామగుండం,08 జనవరి (క్రాంతిన్యూస్): పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని మురుమూరు గ్రామంలో ముర్మరు తాజా మాజీ ఎంపీటీసీ కొక్కెర రమేష్ యాదవ్, గ్రామ మాజీ అధ్యక్షులు గోపు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో మెరమూరు గ్రామ యాదవ సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నారు మురుమూరు తాజా మాజీ ఎంపిటిసి కొక్కెర రమేష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా మూరు మూరు రాజా మాజీ ఎంపీటీసీ కొక్కెర రమేష్ యాదవ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడినటువంటి గ్రామ యాదవ సంఘం కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు కూడా మన గ్రామంలోని యాదవ సంఘం కుటుంబంలోని ఎవరికి ఏ ఆపద వచ్చినా అందరం కలిసికట్టుగా ఉండి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని అలాగే యాదవ్ సంఘం కు ఎల్లవేళలా వెన్నుముకలా ఉండి యాదవ్ సంగం ను ముందుకు తీసుకు వెళ్లే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అంతర్గాం తాజా మాజీ ఎంపీటీసీ కొక్కెర రమేష్ యాదవ్ తెలిపారు. నూతనంగా ఎన్నుకోబడిన యాదవ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులుగా గోపి కుమార్, ఉపాధ్యక్షులుగా నక్క శంకర్, కోశాధికారి కొక్కెర శ్రీకాంత్, కమిటీ సభ్యులు గోపు శ్రీశైలం అర్కల తిరుపతి, వేంపల్లి చంద్రయ్య, మూచర్ల గట్టయ్య, యాగండ్ల పోచయ్య, మాజీ అధ్యక్షులు గోపు మల్లేష్ యాదవ్, కొక్కెర రమేష్ యాదవ్, గ్రామంలోని యాదవ సంఘం పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

కిట్స్ వరంగల్ లో సీంలెస్ రీసెర్చ్ విత్ ఐ ఈ ఈ ఈ ఎక్స్ప్లోర్ యాక్సెసింగ్ ది ఫ్యూచర్ ఆఫ్ టెక్నాలజీ అనే సాంకేతిక అంశం పై ఒక్క రోజు సదస్సు నిర్వహణ

నూతన పరిశోధనలకు ఈ జర్నల్స్ అవసరం తద్వారా వినూత్న సాంకేతిక ఆవిష్కరణలు వెల్లు విరుస్తాయి అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి సగర్వంగా వెల్లడి


IEEE Xplore
Advancing Technology for Humanity
KAKATIYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
IEEE
One Day Workshop on
"Seamless Research with IEEE Xplore: Accessing the Future of Technology"
(Sponsored by IEEE and in collaboration with EBSCO Information Services India Ltd.)
Chief Guest
Mr. M. S. Srinivasa
IEEE Training Manager
CENTRAL LIBRARY
KITSW
IEEE Xplore Digital Library

హాసన్ పర్తి,08 జనవరి (క్రాంతిన్యూస్): కిట్స్ వరంగల్ కేంద్రీయ గ్రంధాలయం వారు సీంలెస్ రీసెర్చ్ విత్ ఐ ఈ ఈ ఈ ఎక్స్ప్లోర్ యాక్సెసింగ్ ది ఫ్యూచర్ ఆఫ్ టెక్నాలజీ అనే అంశంపై ఒకరోజు సదస్సు ను ఘనంగా నిర్వహించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు నూతన సాంకేతిక అంశాలు పరిశోధనలకు ఈ జర్నల్స్ కీలక పాత్ర పోషిస్తూ ఉన్నాయి అని నేటి సదస్సు ముఖ్య వక్త, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ఐ ఈ ఈ ఈ ట్రైనింగ్ మేనేజర్ ఎం.ఎస్ శ్రీనివాస తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించిఎం.ఎస్ శ్రీనివాస మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో పరిశోధనలు, ప్రాజెక్టుల రూపకల్పన, లోతైన విషయపరిజ్ఞానం, ఉద్యోగ సాధనలో ఈ జర్నల్స్ తోడ్పడతాయని తెలిపారు. కళాశాల గ్రంథ పాలకుడు డాక్టర్ కే ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక అంశాలైన క్లౌడ్ కంప్యూటింగ్ ,మిషన్ లర్నింగ్, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇట్లాగేన్సి అంశాలు నేర్చుకోవడంలో ఈ జర్నల్స్ దోహదపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అకాడమిక్ ప్రొఫెసర్ వేణుమాధవ్ మరియు లైబ్రరీ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ బి. రమాదేవి, ఈ ఈ ఈ విభాగాధిపతి డాక్టర్ జి రాజేందర్ మరియు డాక్టర్ రాజశేఖర్ గ్రంథాలయ సిబ్బంది డాక్టర్ ఎం అరుణ్ కుమార్ పి సుమలత టి రాజు మరియు విద్యార్థులు కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ & పిఆర్ఓ డాక్టర్ ప్రభాకర్ ఆచారి పాల్గొన్నారు

మృతురాలి కుటుంబానికి సాయం

రైస్ మిల్లు యజమాని సమ్మిరెడ్డి దాతృత్వం

ములుగు జిల్లా ప్రతినిధి,08 జనవరి (క్రాంతిన్యూస్):ములుగు మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన రేణుకుంట్ల దేవక్క ఇటీవల మరణించారు. నిరుపేద కుటుంబమైన వారి కుటుంబ సభ్యులకు రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పల్లెపాటి సమ్మిరెడ్డి 100 కేజీల బియ్యాన్ని అందించి ద్రాతృత్వాన్ని చాటుకున్నారు. శ్రీ వెంకట సాయి రైస్ మిల్లు సూపర్వైజర్ మహేష్ వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులకు వంద కేజీల బియ్యాన్ని మృతురాలి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో మహేష్ వెంట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి చేయండి జెడ్పి సీఈవో నాగలక్ష్మి

చంద్రుగొండ ,08 జనవరి (క్రాంతిన్యూస్):పంచాయతీరాజ్ శాఖ అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసుకుంటూ అభివృద్ధికి కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ సీఈవో నాగలక్ష్మి స్థానిక అధికారులకు సూచించారు. బుధవారం చంద్రుగొండ మండల పరిషత్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం అధికారులందరితో సమీక్ష సమావేశం నిర్వహించి మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వం లబ్ధిదారులకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం అవుతున్నాయా లేదా, అయితే ఫలితాలు ఏ విధంగా ఉన్నాయి అనే అంశంపై చర్చించడం జరిగిందన్నారు. దీంతోపాటు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల పనితీరుతోపాటు వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నామన్నారు. మండలంలో పథకాల అమలు ఉద్యోగుల పనితీరు అభినందనీయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్, ఎంపీడీవో బయ్యారపు అశోక్ తో పాటు కార్యాలయం అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

చంద్రుగొండ మండల కేంద్రంలో సెంట్రల్ లైట్ల వెలిగించండి

CPI(ML) న్యూడెమోక్రసీ
చంద్రుగొండ మండల కమిటీ CPI.ML

చంద్రుగొండ,08 జనవరి (క్రాంతిన్యూస్):మండల కేంద్రంలోని సెంటర్ లైట్లు ప్రభుత్వం లక్షల ఖర్చు పెట్టి బస్టాండ్ దగ్గర నుంచి అయ్యన్నపాలం వరకు సెంట్రల్ లైట్లు ప్రభుత్వం ఏర్పాటు చేసింది.కానీ ఎలిగే పరిస్థితి లేదు వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకొని చంద్రుగొండ మండలంలో సెంట్రల్ లైట్లు వెలిగించాలని ప్రభుత్వాన్ని సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్కే ఉమర్ చంద్రుగొండ సబ్ డివిజన్ కార్యదర్శి వరికుట్టి వెంకట్రావు లో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్నో లక్షల ఖర్చు పెట్టి సెంటర్లో లైట్లను ఏర్పాటు చేసిందని ప్రభుత్వం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం వేశారు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.వాహనాలు కూడా విపరీతంగా తిరగటం వలన యాక్సిడెంట్లు జరుగుతున్నాయి వెంటనే ప్రభుత్వం మండల కేంద్రంలో లైట్లు వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పదం శ్రీను ,వెంకన్న, పుల్లయ్య ,శ్రీనివాస్ రెడ్డి ,శ్రీను, రామారావు, భీముడు తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లా ఎస్పీ కే, నారాయణ రెడ్డి తో పబ్లిక్ న్యూస్ క్యాలెండరు ఆవిష్కరణ చేసిన పబ్లిక్ న్యూస్ జిల్లా రిపోర్టర్ కావలి నర్సిములు.

TELANGANA RISING

వికారాబాద్,08 జనవరి (క్రాంతిన్యూస్):వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో, ఎస్పీ కే, నారాయణ రెడ్డి తో పబ్లిక్ న్యూస్ క్యాలెండరు ఆవిష్కరణ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో పబ్లిక్ న్యూస్ జిల్లా రిపోర్టర్ కావలి నర్సిములు, మున్నూరు సోమారం గ్రామానికి చెందిన బిల్లపాటి యాదయ్య, పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి .ఎస్.

ములుగు జిల్లా,08 జనవరి (క్రాంతిన్యూస్):బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో రవాణా శాఖ ఆద్వర్యంలో రూపొందించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2025 గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 01.1.2025 నుండి 31.1.2025 వరకు నెల రోజుల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మాసోత్సవం నిర్వహణ ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి, ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాటమని ఆయన స్పష్టం చేశారు.ఈ భద్రాతా వారోత్సవాలల్లో భాగంగా ప్రజలలో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంచడం, పాఠశాలలు, కళాశాలల్లో చిత్రలేఖన, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.రోడ్డు భద్రతా శిక్షణలో భాగంగా వాహన డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రదర్శనలు నిర్వహించడం సురక్షిత రవాణాపై పల్లె నుంచి పట్టణాలకు రవాణా పై ప్రచార యాత్రలు చేయాలని సూచించారు.ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో భాగస్వాములుగా మారాలని కలెక్టర్ సూచించారు. ప్రతి వ్యక్తి రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా సమాజానికి మేలు చేసిన వాళ్ళం అవుతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి డి. శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, డి పి ఆర్ ఓ ఎం.డి. రఫిక్, ఎం వి ఐ వినోద్ రెడ్డి, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్ పాల్గొన్నారు.


జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం - 2025
తెలంగాణ ప్రభుత్వము
TGTD
రవాణా శాఖ
తేది: 01-01-2025 నుండి 31-01-2025 వరకు
రహదారి సురక్ష అభియాన్ - శ్రద్ధ
SADAK SURAKSHA ABHIYAN - PARVAH
హెల్మెట్ తప్పని సరి ధరించవలెను
సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడుపరాదు
మద్యం సేవించి వాహనం నడుపరాదు
సీటు బెల్ట్ తప్పని సరి పెట్టుకోవలెను
అతి వేగం ప్రమాదకరం
ఓవర్‌టేక్ చేయరాదు
చూసుకొని రోడ్డు క్రాస్ చేయవలెను
జిల్లా కలెక్టర్ & ఛైర్మన్ జిల్లా రోడ్డు భద్రత కమిటీ జయశంకర్ భూపాలపల్లి
సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ & వైస్ ఛైర్మన్ జిల్లా రోడ్డు భద్రత కమిటీ జయశంకర్ భూపాలపల్లి
జిల్లా రవాణా శాఖ అధికారి & మెంబర్ జిల్లా రోడ్డు భద్రత కమిటీ జయశంకర్ భూపాలపల్లి

ఆరోగ్య క్రాంతి

గోరుచిక్కుడులోని గొప్ప గుణాలు

హెల్త్ న్యూస్,08 జనవరి (క్రాంతి న్యూస్):గోరు చిక్కుడును ఆహారంలో తీసుకోవడం వల్ల మన శరీరానికి అవసరమైన అన్ని పోషక విలువలు లభిస్తాయని చెబుతున్నారు. గోరు చిక్కుడులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దీంతో రక్తంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. రక్తహీనత సమస్యలను దూరం చేస్తుందని చెబుతున్నారు. క్లస్టర్ బీన్స్ లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను బలోపేతం చేయడంలో ముఖ్యపాత్ర వహిస్తుంది.ఆరోగ్యకరమైన అన్ని కూరగాయలతో పాటు గోరుచిక్కుడు కూడా ఒకటి. కానీ, గోరుచిక్కుడు తినేందుకు చాలా మంది ఇష్టపడరు. కానీ, ఈ కూరగాయ చాలా రుచిగా ఉండటమే కాదు.. ఇతర కూరగాయల కంటే ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని ఆహార నిపుణులు చెబుతున్నారు. గోరు చిక్కుడును ఆహారంలో తీసుకోవడం వల్ల మన శరీరానికి అవసరమైన అన్ని పోషక విలువలు

లభిస్తాయని చెబుతున్నారు. గోరు చిక్కుడులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దీంతో రక్తంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. రక్తహీనత సమస్యలను దూరం చేస్తుందని చెబుతున్నారు. క్లస్టర్ బీన్స్ లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను బలోపేతం చేయడంలో ముఖ్యపాత్ర వహిస్తుంది.

గోరుచిక్కుడులో ప్రోటీన్, ఫైబర్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం విటమిన్ సి ఉంటాయి. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. హిమోగ్లోబిన్ పెరుగుతుంది. ఐరన్ లేమి సమస్యకు చెక్ పెడుతుంది. గోరుచిక్కుడులోని పోషకాలు ఆస్తమాకి చక్కని పరిష్కారంగా పనిచేస్తుంది. కాబట్టి, ఆస్తమా ఉన్నవారు గోరుచిక్కుడుని రెగ్యులర్‌గా తీసుకోవడం మంచిది.

గోరుచిక్కుడులో అనేక గుణాలు ఉన్నాయి. వీటిని తీసుకోవడం వల్ల బాహ్య, అంతర్గత పుండ్లు తగ్గుతాయి. ఇన్ఫెక్షన్లని దూరం చేసి మంటను తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది.

గోరుచిక్కుడుతో బాడీలో పేరుకుపోయిన హై కొలెస్ట్రాల్ తగ్గుతుంది. ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్‌ని తగ్గించే ఈ గోరుచిక్కుడు మంచి కొలెస్ట్రాల్ హెచ్‌డిఎల్ కొలెస్ట్రాల్‌ని పెంచుతుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇందులోని ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఇందులోని ఫైటోకెమికల్స్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. డయాబెటీస్, బీపీతో బాధపడుతున్న వారు కచ్చితంగా వారానికి ఒక్కసారైనా గోరుచిక్కుడు తినాలి. ఇది ఆరోగ్యానికి మంచిది. గుండె జబ్బులు ఉన్నవారు కూడా గోరుచిక్కుడు తినాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా చాలామంది మహిళలు ఐరన్ లేమితో బాధపడుతుంటారు. అలాంటి వారికి గోరుచిక్కుడు వరంలా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

జుట్టు రాలడం ఆగాలంటే రోజూ ఈ టీ తాగండి..!

హెల్త్ న్యూస్,08 జనవరి (క్రాంతి న్యూస్):ప్రస్తుత తరుణంలో కేవలం స్త్రీలు మాత్రమే కాదు, పురుషులు కూడా జుట్టు రాలే సమస్యతో బాధపడుతున్నారు. జుట్టు రాలిపోతూ చాలా మంది పురుషులకు బట్టతల కూడా వస్తోంది. అయితే స్త్రీలు లేదా పురుషులు ఎవరిలో అయినా సరే జుట్టు రాలేందుకు అనేక కారణాలు ఉంటాయి. పోషకాహార లోపం, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు, కాలుష్యం, నీళ్లు, ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉండడం.. వంటి కారణాల వల్ల చాలా మందికి జుట్టు రాలుతోంది. ఇక స్త్రీలలో అయితే హార్మోన్ల సమస్య కారణంగా చాలా వరకు జుట్టు రాలుతుంది. దీంతోపాటు థైరాయిడ్ కూడా జుట్టు రాలేందుకు కారణం అవుతుంది. అయితే ఒక హెర్బల్ టీని తయారు చేసి రోజూ సేవించడం వల్ల జుట్టు రాలే సమస్య నుంచి బయట పడవచ్చు.

మెంతులు, దాల్చిన చెక్క, గ్రీన్ టీ..

మెంతులు, దాల్చిన చెక్కలను గ్రీన్ టీలో వేసి టీ తయారు చేసి తాగుతుండాలి. మెంతుల్లో అమైనో ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవి ఇన్సులిన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీంతో శరీరం గ్లూకోజ్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. ఫలితంగా జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఇక దాల్చిన చెక్కలో సినామాల్డిహైడ్, కెయ్గాన్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి కూడా శరీరం ఇన్సులిన్‌ను ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీంతో ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. ఇది జుట్టు రాలేందుకు సహాయం చేస్తుంది. అదేవిధంగా గ్రీన్ టీలో కాటెకిన్స్ అనబడే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఇన్సులిన్ ఉత్పత్తిని అధికం చేస్తాయి. దీంతో శరీరం గ్లూకోజ్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. గ్లూకోజ్ మెటబాలిజం పెరుగుతుంది. దీని వల్ల జుట్టు రాలే సమస్య నుంచి బయట పడవచ్చు. ఇక ఈ టీని ఎలా తయారు చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

ఇలా తయారు చేయాలి..

మెంతులను రాత్రి పూట నీటిలో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం ఆ మెంతులను నీటితో సహా అలాగే మరిగించాలి. అందులో కాస్త దాల్చిన చెక్కను వేయాలి. నీరు సగం అయ్యే వరకు మరిగించాక స్టవ్ ఆఫ్ చేసి మిశ్రమాన్ని వడకట్టాలి. అనంతరం అందులో గ్రీన్ టీ బ్యాగ్ వేసి 5 నిమిషాల పాటు ఉంచాలి. తరువాత గోరు వెచ్చగా ఉండగానే తాగేయాలి. ఇలా మెంతులు, దాల్చిన చెక్క వేసి తయారు చేసిన గ్రీన్ టీని రోజూ సేవిస్తుండాలి. దీంతో హార్మోన్ సమస్యలు తగ్గుతాయి. ఫలితంగా జుట్టు రాలడాన్ని ఆపవచ్చు. జుట్టు వేగంగా పెరుగుతుంది.

పొడవుగా, ఒత్తుగా మారుతుంది.

ఇంకా ఎన్నో లాభాలు..

ఇక ఇలా తయారు చేసిన టీని సేవించడం వల్ల పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. ఈ టీని సేవిస్తే కొలెస్ట్రాల్, షుగర్ లెవల్స్ తగ్గుతాయి. శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా శరీరంలో పేరుకుపోయిన కొవ్వు కరుగుతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ విధంగా ఈ టీతో అనేక విధాలుగా లాభాలను పొందవచ్చు.

మేక పాలు తాగితే ఇన్ని లాభాలా..

హెల్త్ న్యూస్,08 జనవరి (క్రాంతి న్యూస్):ఆవుపాలు ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే మేకపాలు ఆవు పాల కంటే మరింత మంచిదని చెబుతున్నారు నిపుణులు. కారణం.. వీటిలో ఎక్కువగా కాల్షియం, విటమిన్ ఎ, బి6లు ఉంటాయి. వీటిని తాగడం వల్ల గుండె, ఎముకల ఆరోగ్యం బాగుంటుంది. వీటిని తీసుకోవడం వల్ల వాపు తగ్గుతుంది. ఆందోళన తగ్గుతుంది. రక్తహీనత సమస్యలు దూరమవుతాయి. దీంతో పాటు మరిన్నీ లాభాలు కూడా ఉన్నాయి.

అనీమియాకు

మేకపాలలో ఎక్కువగా ఐరన్ ఉంటుంది. ఓ పరిశోధనలో ఆవు పాలు తాగిన ఎలుకల కంటే మేకపాలు తాగిన ఎముకల్లో ఎక్కువ హిమోగ్లోబిన్ పునరుత్పత్తి సామర్థ్యం ఉన్నాయి. ఇందులోని గుణాలు బ్రెయిన్ డెవలప్‌మెంట్‌కి చాలా మంచిది. వీటిని తీసుకోవడం వల్ల యాంగ్జైటీ తగ్గుతుంది. ఈ పాలని తీసుకోవడం వల్ల బాడీలో ఇన్‌ఫ్లమేషన్ కూడా తగ్గుతుంది.

జీవక్రియకి..

మేకపాలలో ఓ అద్భుతమైన జీవక్రియ ఏజెంట్ ఉంటుంది. ఇది కాల్షియం, ఇనుము వంటి ఖనిజాల జీవక్రియకి హెల్ప్ అవుతుంది. అయితే, మానవులపై పనిచేస్తుందనడానికి కొన్ని పరిశోధనలు అవసరం. ఈ పాలలో ఎ2 బీటా కేసిన్ ఉంటుంది. ఇది ఆవు పాలలో ఉండే ఎ1 బీటా కేసిన్ కంటే చాలా హెల్దీ. అయితే, ఇందులోని ఎ1 ప్రతిరూపం షుగర్, ఇస్కీమిక్ గుండె సమస్యలకి ప్రమాదమని తేలింది. ఇక ఎలుకలపై జరిగిన పరిశోధనల్లో మేకపాలు ఆవు పాల కంటే తక్కువ అలర్జీని కలిగి ఉన్నట్లు తేలింది.

ఎముకల ఆరోగ్యానికి..

మేకపాలు తీసుకోవడం వల్ల ఎముకల ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఉన్నవారిలో ఎముకల సమస్యల్ని తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది. ఎలుకలపై జరిగిన పరిశోధనల్లో తేలిందేంటంటే..మేకపాలలోని ఓ ప్రోటీన్ తొడ ఎముకలు పెరగడానికి హెల్ప్ అయితే, మేక పాలతో తయారైన పెరుగు కంటే పాలు బలం అని తెలుస్తుంది. మేకపాలు తాగించిన జంతువుల్లో ఎముకల్లో ఎముకలకి సంబంధించిన సమస్యలు దూరమైనట్లు తేలింది.

గుండెకి చాలా మంచిది..

మేకపాలలో ఎక్కువగా మెగ్నీషియం ఉంటుంది. ఈ న్యూట్రిషియన్ గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. దీని వల్ల గుండె సాధారణ స్పందన మెంటెయిన్ అవుతుంది. దీంతో రక్తం గడ్డకట్టడం, కొలెస్ట్రాల్ తగ్గడం వంటి సమస్యలు దూరమవుతాయి. ఆవుపాల కంటే గేదె పాల కంటే మేకపాలలోనే ఎక్కువగా మెగ్నీషియం ఉంటుంది. అయితే, కొన్ని దేశీయ మేక పాలలో గేదె పాలలో కంటే తక్కువ కాల్షియం ఉన్నట్లు తేలింది. ఎలుకలపై జరిగిన పరిశోధనలో మేకపాలు తీసుకోవడం వల్ల ప్లాస్మా ట్రైగ్లిజరైడ్ తగ్గినట్లుగా గుర్తించారు.

త్వరగా జీర్ణమవ్వడం..

కొంతమందికి పాలు తాగితే త్వరగా జీర్ణమవ్వవు. అలాంటి వారు మేకపాలు తాగితే త్వరగా జీర్ణమవుతాయి. ఈ కారణంగా పేగు సమస్యల ట్రీట్‌మెంట్‌లో మేకపాలు చాలా బాగా పనిచేస్తాయి. ఆవు పాల కంటే మేకపాలు త్వరగా జీర్ణమైనప్పటికీ రెండింటిలోనూ ఒకే మొత్తంలో లాక్టోస్ ఉంటుంది. మేకపాలలో తక్కువ లాక్టోస్ ఉందనుకుంటారు. కానీ, ఇది నిజం కాదు. లాక్టోస్ అంటే పడని వారు మేకపాలు తీసుకునే ముందు డాక్టర్‌ని సంప్రదించాలి.

రక్తపోటు..

మేకపాలలో ఎక్కువగా పొటాషియం ఉంటుంది. దీని వల్ల హైబీపి వంటి సమస్యలు తగ్గుతాయి. రెగ్యులర్‌గా తాగితే బీపి ఉన్నవారికి మంచిది. అదే విధంగా, ఇందులో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇందులోని ఎన్నో పోషకాలు కారణంగా ఆరోగ్యానికి అందానికి కూడా మంచిది. జుట్టు రాలడం వంటి సమస్యతో బాధపడేవారు మేకపాలని తాగితే ఆ సమస్య తగ్గుతుంది.

మెంతినీళ్లతో మేలు

హెల్త్ న్యూస్,08 జనవరి (క్రాంతి న్యూస్):భారతీయుల వంటల్లో మెంతులు తరచుగా వాడుతూనే ఉంటారు. ఆయుర్వేద నిపుణుల ప్రకారం మెంతుల్లో ఉండే విటమిన్లు, మినరల్స్‌తో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మెంతుల నీళ్లు తాగడం వల్ల కలిగే లాభాల గురించి తెలుసుకుందాం.

మెంతి నీళ్లు తాగడం వల్ల శరీరం డిటాక్సిఫై అవుతుంది. రక్తంలో చక్కెర స్థాయులు అదుపులోకి వస్తాయి.

మెంతినీళ్లు పొట్టను శుద్ధి చేస్తాయి. మలబద్ధకం, ఎసిడిటీ, కడుపుబ్బరం లాంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి.

క్రమం తప్పకుండా మెంతినీళ్లు తాగుతూ ఉంటే ఊబకాయం తగ్గుతుంది. అయితే, మెంతులు వేడిచేస్తాయి. కాబట్టి గర్భిణులు వైద్యుడి సలహా మేరకే వాడాల్సి ఉంటుంది.

మెంతినీళ్ల తయారీకి ఒకటిన్నర టీ స్పూన్ల మెంతులను ఓ గ్లాసు నీళ్లలో రాత్రంతా నానబెట్టాలి. పొద్దున ఈ నీళ్లను వడగట్టి పరగడుపునే తాగేయాలి

సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌కు ఐసీసీ ఎంత రేటింగ్ ఇచ్చిందంటే..?

స్పోర్ట్స్ న్యూస్,08 జనవరి (క్రాంతి న్యూస్):భారత్, ఆస్ట్రేలియా మధ్య బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో తలపడిన విషయం తెలిసిందే. ఐదు టెస్టులకు ఆతిథ్యం ఇచ్చిన పిచ్‌లకు ఐసీసీ రేటింగ్ ఇచ్చింది. నాలుగు పిచ్‌లు అద్భుతమని.. సిడ్నీ పిచ్‌కు 'సంతృప్తికరమైంది'గా రేటింగ్ ఇచ్చిందని క్రికెట్ ఆస్ట్రేలియా బుధవారం తెలిపింది. ఆస్ట్రేలియా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-1 తేడాతో గెలుపొందిన విషయం తెలిసిందే. ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు సైతం అర్హత సాధించింది. పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియం, అడిలైడ్‌లోని ఓవల్, బ్రిస్బేన్‌లోని గబ్బా, మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లోని పిచ్‌లకు అత్యధిక రేటింగ్ పాయింట్లు పొందాయని క్రికెట్ ఆస్ట్రేలియా ఓ ప్రకటనలో పేర్కొంది.

అదే సమయంలో సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ పిచ్‌కు సంతృప్తికరంగా ఉందంటూ రేటింగ్ ఇచ్చిందని చెప్పింది. వాస్తవానికి సిడ్నీ పిచ్ ఈ సారి బౌలర్లకు బాగా ఉపకరించింది. దాంతో బ్యాట్స్‌మెన్ పరుగులు తీసేందుకు ఇబ్బందిపడ్డారు. క్రికెట్ ఆస్ట్రేలియా క్రికెట్ ఆపరేషన్స్ చీఫ్ పీటర్ రోచ్ మాట్లాడుతూ ఆయా మైదానాల్లో ప్రత్యేకతను తెలిపే పిచ్‌లను సిద్ధం చేసేందుకు తాము ప్రయత్నిస్తామన్నారు. తాము ఆతిథ్య జట్టుకు అనుకూలంగా, సహకరించేలా పిచ్‌లను సిద్ధం చేయమన్నారు. బ్యాట్‌కు, బంతికి మధ్య మంచి పోటీ ఉండేలా చూస్తామన్నారు. వాతావరణం సన్నాహకాలను ప్రభావితం చేసిందని.. ఎంత నైపుణ్యం కలిగిన క్యూరేటర్లయినా ప్రతికూల వాతావరణంతో ప్రభావితమవుతారని తమకు తెలుసునని పేర్కొన్నారు. ఇక సిడ్నీ పిచ్‌పై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ విమర్శలు గుప్పించారు.

పిచ్‌ను చూసిన సమయంలో ఆవులు మేయవచ్చని, ఇది సరైన టెస్ట్ మ్యాచ్ పిచ్ కాదని చెప్పానన్నారు. ఎందుకంటే మ్యాచ్ నాలుగు, ఐదురోజులు జరగాలని కోరుకుంటారన్నారు. ఇలాంటి పిచ్‌ను భారత్‌లో సిద్ధం చేస్తే ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ క్రికెటర్లు విమర్శించే వారని గవాస్కర్ పేర్కొన్నారు. భారత్ ఎప్పుడూ పిచ్‌లపై ఫిర్యాదు చేయడం కనిపించదన్నారు. భారత్‌లో ఒక రోజులో 15 వికెట్లు కోల్పోవడం నరకంగా ఉండేదన్నారు. ఇక గ్లెన్ మెక్‌గ్రాత్ సైతం పిచ్‌పై ఇంత వరకు భారీగా గ్రాస్‌ను చూడలేదన్నారు. టీమిండియా హెడ్‌కోచ్ గంభీర్ మాట్లాడుతూ.. మనం సాధారణంగా చూసే.. ఇంతకు ముందు చూసిన వికెట్ కాదన్నారు.

అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన మార్టిన్ గప్టిల్

స్పోర్ట్స్ న్యూస్,08 జనవరి (క్రాంతి న్యూస్):న్యూజిలాండ్ దిగ్గజ ఆగటాడు మార్టిన్ గప్టిల్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. 2009లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్.. 14 సంవత్సరాల తర్వాత రిటైర్మెంట్ ప్రకటించాడు. 2022 అక్టోబర్‌లో గప్టిల్ చివరిసారిగా న్యూజిలాండ్ తరఫున ఆడాడు. గప్టిల్ న్యూజిలాండ్ తరఫున మూడు ఫార్మాట్‌ల్లో కలిపి మొత్తం 367 మ్యాచ్‌లు ఆడాడు. కెరియర్‌లో 23 సెంచరీలు సాధించాడు. పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లోనూ తన సత్తాచాటుకున్నాడు. న్యూజిలాండ్ తరఫున టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు గప్టిల్. 122 మ్యాచుల్లో 3561 పరుగులు చేశాడు. ఇక వన్డేల్లో 7,346 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్‌లో న్యూజిలాండ్ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. గప్టిల్ కంటే ముందు రాస్ టేలర్, స్టీఫెన్ ఫ్లెమింగ్ ఉన్నారు. అరంగేట్రం చేసిన తొలి వన్డేలోనే సెంచరీ సాధించిన తొలి న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్‌గా ఘనత సాధించాడు. 2009లో వెస్టిండిస్‌తో జరిగిన మ్యాచ్‌లో సెంచరీని నమోదు చేశాడు. 2015 ప్రపంచ కప్ క్వార్టర్ ఫైనల్‌లో వెస్టిండిస్‌పై డబుల్ సెంచరీ సాధించాడు. అతని కెరియర్‌లోనే ఇది అద్భుతమైన ఇన్నింగ్స్‌లో ఇది ఒకటి. ప్రపంచ కప్‌లో ఒక బ్యాట్స్‌మెన్ చేసిన అత్యధిక వ్యక్తిగత స్కోరు. వన్డేల్లోనూ డబుల్ సెంచరీ చేసిన తొలి న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్‌గా రికార్డులు సృష్టించాడు. క్వార్టర్ ఫైనల్‌లో వెస్టిండిస్‌పై 136 బంతుల్లో 237 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. 24 ఫోర్లు, 11 సిక్సర్లతో వెస్టిండిస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. గప్టిల్ 2013లో ఇంగ్లండ్‌పై అజేయంగా 189 పరుగులు.. 2017లో దక్షిణాఫ్రికాపై 180 పరుగులు చేశాడు. గప్టిల్ టీ20లో రెండు సెంచరీలు నమోదు చేశాడు. 2012లో దక్షిణాఫ్రికాపై 69 బంతుల్లో అజేయంగా 101 పరుగులు చేయగా.. 2018లో ఆస్ట్రేలియాపై 54 బంతుల్లో 105 రన్స్ బాదాడు. గప్టిల్ టెస్టుల్లోనూ ఆకట్టుకున్నాడు. 47 మ్యాచ్‌ల్లో 2,586 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్‌లో మూడు సెంచరీలు చేశాడు. టెస్టుల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు 189 పరుగులు. 2010లో బంగ్లాదేశ్‌పై అజేయ సెంచరీ చేశాడు. 2011లోనూ జింబాబ్వేపై 109 పరుగులు చేయగా.. 2015లో శ్రీలంకతో జరిగిన టెస్టులో 156 పరుగులు చేశాడు.

చాంపియన్స్ ట్రోఫీలో కేఎల్ రాహుల్, షమీకి చోటు దక్కేనా..?

స్పోర్ట్స్ న్యూస్,08 జనవరి (క్రాంతి న్యూస్):ఏడాది పాకిస్థాన్ వేదికగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ జరగనున్నది. ఈ మెగా ఈవెంట్‌కు బీసీసీఐ రేపో మాపో జట్టును ప్రకటించనున్నది. జట్టును ప్రకటించేందుకు ఈ నెల 12 వరకు అవకాశం ఉన్నది. ఫామ్‌లో లేని కెప్టెన్ రోహిత్ శర్మ, సీనియర్ క్రికెటర్ విరాట్ వన్డే జట్టులో చోటు దక్కనున్నది. అయితే, అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ జట్టు ఎంపిక కోసం ముగ్గురు సీనియర్ ఆటగాళ్లపై చర్చించే అవకాశం ఉన్నది. ఫిబ్రవరి 19 నుంచి చాంపియన్స్ ట్రోఫీ మొదలవనున్న నేపథ్యంలో కేఎల్ రాహుల్, మహ్మద్ షమీ, జడేజాలను తీసుకుంటారా? లేదా? అన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. చివరగా 2023లో జరిగిన ప్రపంచకప్ జట్టులో ముగ్గురికి వరల్డ్ కప్‌లో చోటు దక్కింది.

షమీ, జడేజాలకు విశ్రాంతి..

వరల్డ్ కప్ తర్వాత షమీ, జడేజాలకు బీసీసీఐ విశ్రాంతి ఇచ్చింది. ఆ తర్వాత టీమిండియా కేవలం ఆరు వన్డేలు మాత్రమే అడింది. అయితే, కేఎల్ రాహుల్ మాత్రం దక్షిణాఫ్రికా, శ్రీలంకతో జరిగిన ద్వైపాక్షిక సిరీస్‌లో చోటు దక్కింది. శ్రీలంకతో సిరీస్‌లో రాహుల్‌ను మధ్యలోనే జట్టు నుంచి తప్పించింది. 2023 నవంబర్ 19న వరల్డ్ కప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 107 బంతులు ఆడిన రాహుల్.. కేవలం 66 పరుగులు మాత్రమే చేయడమే ప్రధాన కారణం. ఇక యువ ఆటగాడు యశస్వి జైస్వాల్ వన్డే జట్టులో చోటు దక్కించుకునే అవకాశాలున్నాయి. టాప్ ఫోర్‌లో ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్‌కు బెర్త్ దాదాపు ఖాయంగా కనిపిస్తుంది.

వికెట్ కీపర్‌గా పంత్‌కే ఛాన్స్..

చాంపియన్స్ ట్రోఫీలో వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్ వైపే సెలెక్టర్లు మొగ్గు చూపే అవకాశం ఉంది. రాహుల్ వికెట్ కీపింగ్ చేయకపోతే బ్యాట్స్‌మెన్‌గా జట్టులో స్థానం అనుమానమే. మరో వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ విజయ్ హజారే ట్రోఫీలో పరుగులు చేయడంలో విఫలమయ్యాడు. కోచ్ గౌతమ్ గంభీర్ సెలక్షన్ విషయాల్లో తనదైన శైలిని కొనసాగిస్తే.. సంజూ శాంసన్‌ను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌తో పాటు కుల్దీప్ యాదవ్ ఫిట్‌నెస్‌పై సెలెక్టర్లు కన్నేశారు. పూర్తిగా ఫిట్‌గా ఉన్నా.. విజయ్ హజారే ట్రోఫీలో ఒక్క మ్యాచ్‌లో కూడా ఆడలేదు. కుల్దీప్‌ను పక్కన పెట్టాలని భావిస్తే.. రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తిలో ఒకరికి అవకాశం దక్కే ఛాన్స్ ఉంది.

షమీ ఫిట్‌నెస్‌పై ఆందోళన..

ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ ఫిట్‌నెస్ విషయంలో ఇంకా స్పష్టత లేదు. విజయ్ హజారే ట్రోఫీలో చివరి రెండు మ్యాచుల్లో ఎనిమిది ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు. జస్ప్రీత్ బుమ్రా వెన్నునొప్పితో బాధపడుతున్నారు. బుమ్రా దూరమైతే మాత్రం షమీ అనుభవం టీమిండియాకు ఉపకరించే అవకాశం ఉంది. రిజర్వ్ బ్యాట్స్‌మెన్‌లలో రింకు సింగ్, తిలక్ వర్మల్లో ఒకరిని ఎంపిక చేసే అవకాశం ఉంది.

చాంపియన్స్ ట్రోఫీకి జట్టు (అంచనా) : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభమన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్, రిషబ్ పంత్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి / రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, అవేష్ ఖాన్ / మహమ్మద్ షమీ, రింకూ సింగ్ / తిలక్ వర్మ.

ప్లేయర్ ఆఫ్ ది మంత్ రేసులో బుమ్రా

స్పోర్ట్స్ న్యూస్ ,08 జనవరి (క్రాంతి న్యూస్): టీమ్ఇండియా పేసు గుర్రం జస్‌ప్రీత్ బుమ్రా గతేడాది డిసెంబర్ నెలకు గాను 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' రేసులో నిలిచాడు. పురుషుల విభాగంలో ఐసీసీ తాజాగా విడుదల చేసిన జాబితాలో బుమ్రాతో పాటు ఆసీస్ సారథి పాట్ కమిన్స్, దక్షిణాఫ్రికా పేసర్ డేన్ పీటర్సన్ పోటీలో ఉన్నారు.డిసెంబర్‌లో బుమ్రా 3 టెస్టులాడి 22 వికెట్లతో సత్తా చాటాడు. కమిన్స్.. 3 టెస్టులలో 17 వికెట్లు పడగొట్టగా బ్యాట్‌తోనూ విలువైన పరుగులు చేశాడు. సఫారీ బౌలర్ పీటర్సన్ రెండు టెస్టులలో 13 వికెట్లు సాధించాడు.

సినిమా
న్యూస్
KR TV క్రాంతి

ఆ సన్నివేశాలు తొలగించండి.. కోర్టును ఆశ్రయించిన నటి రమ్య

మూవీ న్యూస్ ,08 జనవరి (క్రాంతి న్యూస్):అభిమన్యు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది కన్నడ భామ రమ్య.. ఈ మాజీ మైసూరు ఎంపీ తాజాగా కోర్టును ఆశ్రయించింది. 2023లో రిలీజైన కన్నడ కామెడీ డ్రామా Hostel Hudugaru Bekagiddare. రమ్య కామియో రోల్‌లో మెరిసింది. అయితే తన అనుమతి లేకుండా ఈ సినిమాలో ఉపయోగించిన సీన్లను తొలగించాలని నిర్మాతలను కోరుతూ బెంగళూరులోని కమర్షియల్ కోర్టు కాంప్లెక్స్‌ను ఆశ్రయించింది.ట్రైలర్‌తోపాటు సినిమాలోని పుటేజీలో కొన్ని సన్నివేశాలను తన ప్రమేయం లేకుండా వాడారని రమ్య ఫిర్యాదులో పేర్కొన్నది. నిర్మాతలు అనుమతి లేకుండా వాడిన తన వీడియోలను తొలగించడమే కాకుండా.. తనకు కోటి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఈ విషయమై నిర్మాతలకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన తన సీన్లు తొలగించడం, ఎలాంటి యాక్షన్ తీసుకోవడం కానీ చేయలేదని రమ్య ఆరోపించింది.

సినిమాలోని తన సన్నివేశాలను తొలగిస్తే కేసును వెనక్కి తీసుకుంటానని కూడా రమ్య చెప్పినట్టు ఇండస్ట్రీ సర్కిల్ టాక్. మరి రమ్య వ్యవహారంపై నిర్మాతలు ఎలా స్పందిస్తారనేది తెలియాల్సి ఉంది.

ట్రైలర్‌తో హైప్ పెంచేస్తున్న రాచరికం మూవీ



మూవీ న్యూస్ ,08 జనవరి (క్రాంతి న్యూస్):వరుణ్‌సందేశ్, విజయ్‌శంకర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'రాచరికం' అప్సరా రాణి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సురేష్ లంకపల్లి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ ట్రైలర్‌ను ఇవాళ డైరెక్టర్ మారుతి లాంచ్ చేయగా.. నెట్టింట మంచి స్పందన రాబట్టుకుంటోంది.

రాచకొండ ఒక అడవి లాంటి దప్పా. ఈడ బలంతో పోరాడే పులులు.. బలగంతో పోరాడే ఏనుగులు.. ఎత్తుకుపైఎత్తేసే గుంట నక్కలు.. కాసుకొని కాటేసే విషసర్పాలుంటాయి. ఆదిపత్యం కోసం జరిగే పోరులో రక్తపాతాలే తప్ప రక్త సంబంధాలుండవంటూ సాగుతున్న డైలాగ్స్‌తో మొదలైంది ట్రైలర్. సినిమా ఎలా ఉండబోతుందో ట్రైలర్‌లోని డైలాగ్స్ హింట్ ఇచ్చేస్తూ క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. అప్సర రాణి ఓ వైపు గ్లామర్ డోస్ పెంచుతూనే.. మరోవైపు యాక్టింగ్‌తో అదరగొట్టేయబోతున్నట్టు ట్రైలర్ చెబుతోంది.ఇక వరుణ్ సందేశ్ నయా అవతార్‌లో కనిపిస్తున్నాడు. ఇది తరతరాలుగా వస్తున్న రాచకొండ రాచరికం.. చూస్తా ఉండు సీఎం, పీఎం అవ్వాలంటే జైలుకెళ్లడం ఒక క్వాలిఫికేషన్ అవుతాదంటూ వచ్చే డైలాగ్స్ అంచనాలు పెంచేస్తున్నాయి. థ్రిల్లింగ్ అంశాలతో తెరకెక్కుతున్న ఈ మూవీలో హైపర్ ఆది, రంగస్థలం మహేష్, విజయ రామరాజు, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

హన్సికా మోత్వానీపై గృహ హింస కేసు..

మూవీ న్యూస్,08 జనవరి (క్రాంతి న్యూస్):గ్లామరస్ పాత్రలతోపాటు నటనకు ఆస్కారమున్న పాత్రలు చేస్తూ తెలుగు, తమిళ భాషల్లో మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది హన్సికా మోత్వానీ. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ భామ తాజాగా గృహ హింస కేసుతో వార్తల్లో నిలిచింది.ప్రశాంత్ మోత్వానీ (హన్సికా మోత్వానీ సోదరుడు) భార్య ముస్కాన్ నాన్సీ హన్సిక కుటుంబంపై గృహ హింస, క్రూరత్వం, ఆర్థిక దోపిడీతోపాటు వివిధ నేరాల కింద కేసు నమోదు చేసింది. 2024న డిసెంబర్ 18న ముంబైలోని అంబోలి పోలీస్ స్టేషన్‌లో ఈ ఫిర్యాదు నమోదైంది.హన్సికా, ఆమె తల్లి మోనా మోత్వానీ తన భర్తతో వివాహం, రిలేషన్‌షిప్ విషయంలో జోక్యం చేసుకొని మనస్పర్థలు వచ్చేలా చేశారని ముస్కాన్ ఆరోపించింది. తన భర్త గృహ హింసకు కూడా పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో తాను బెల్ ఫాల్సీ అనే నాడీ సంబంధిత రుగ్మత (పక్షవాతం) బారిన పడ్డానని చెప్పింది ముస్కాన్ . హన్సిక, అత్త ఆస్తి లావాదేవీలకు సంబంధించి మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపింది. మరి ఈ గృహ హింస కేసు వ్యవహారం రానున్న రోజుల్లో ఎలాంటి మలుపులు తిరుగుతుందో చూడాలి.

శ్రీలీలకు బాలీవుడ్ నుంచి మరో ఆఫర్.!

మూవీ న్యూస్,08 జనవరి (క్రాంతి న్యూస్):'పుష్ప-2'లోని 'కిస్సిక్..' పాటతో బాలీవుడ్‌లోనూ అభిమానుల్ని సంపాదించుకున్నది అందాలభామ శ్రీలీల. అక్కడి నిర్మాతల కన్ను ఇప్పుడు ఈ తెలుగందంపై పడింది. ఇప్పటికే అక్కడ రెండు సినిమాలకు ఓకే చేసింది. త్వరలో మరో సినిమా చేయనున్నట్టు తెలుస్తున్నది. ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ మాడాక్ ఫిల్మ్స్ ఆఫీస్‌లో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీఖాన్‌తో శ్రీలీల మీడియాకు కనిపించిందట. దాంతో వీరిద్దరి కాంబినేషన్‌లో త్వరలోనే సినిమా రానున్నదని బీటౌన్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. మాడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈ చిత్రం తెరకెక్కనున్నదని, దర్శకుడు, ఇతర వివరాలు తెలియాల్సివుందని వార్తలు వండేస్తున్నది బాలీవుడ్ మీడియా.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com